

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



విశాఖకు తరలివచ్చిన ప్రతిష్ఠాత్మక సంస్థ

3



## 14న గూగుల్‌తో చారిత్రక ఒప్పందం

- సీఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి (చైతన్య రథం): గూగుల్‌తో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం రేపు (మంగళవారం) ఢిల్లీలో చరిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకుంటున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. తన రాజకీయ జీవితంలో ఇదొక అపూర్వ ఘట్టంగా అభివర్ణించారు. రాష్ట్రంతోపాటు దేశానికీ ఇది ప్రతిష్టాత్మక కార్యక్రమమన్నారు. విశాఖ కేంద్రంగా ఏర్పాటయ్యే గూగుల్ డేటా సెంటర్ ఒప్పందంతో సాంకేతిక దశ దిశ మారనుందన్నారు. ఒక్కో ఇటుక పేర్చుకుంటూ రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొస్తున్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వహయాంలో విధ్వంసానికి గురైన ఏపీ బ్రాండ్‌ను పునర్నిర్మిస్తున్నట్టు చెప్పారు. గూగుల్ సంస్థ పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకురాబోతోందని, దేశంలో అతి పెద్ద డేటా హబ్‌గా విశాఖ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. "ఓవైపు డేటా సెంటర్. మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ రూపొందిస్తున్నాం. ఎప్పుడైనా ఈ స్థాయిలో పెట్టబడులు వస్తాయని ఊహించామా..? పరిశ్రమలకు కొందరు అడ్డుపడుతున్నారు. ఇది మంచిది కాదు. ఇంకొందరికి పెట్టుబడులు రాకుండా చేయడం, బెదిరించడం ఫ్యాషన్‌గా మారింది. అలాంటి వాళ్లను ఉపేక్షించేది లేదు" అని కఠిన స్వరంతో హెచ్చరించారు. నవంబరులో జరిగే పెట్టుబడుల సదస్సుకు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నట్టు చెబుతూనే.. డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎంతో సహాయం చేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# 'కల్తీ' ఆటలిక సాగవు

- కల్తీ మద్యం కట్టడికి 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్
- నకిలీ మద్యంపై లోతైన దర్యాప్తునకు ఐదుగురితో సిట్
- ఇప్పటికే షాకింగ్ వాస్తవాలు.. విచారణలో మరిన్ని నిజాలు
- ఆఫ్రికాలో అలవాటు పడ్డారు... ఆంధ్రాలో అమలు చేస్తున్నారు
- నేరాలు చేయడం... నెపాన్ని నెట్టేయడం అలవాటైంది
- 'కల్తీ'లతో ప్రాణాలు తీస్తే గెలిపించారు.. మేం సస్పెండ్ చేశాం
- మీడియా సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు

కల్తీ మద్యం ఆటలిక సాగవు. నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ తెచ్చాం. గత పాలకులు సర్వనాశనం చేసిన ఎక్సైజ్ శాఖను గాడిలో పెట్టినా... వారసత్వంగా వచ్చిన సమస్యలను అధిగమించేందుకు టెక్నాలజీ వినియోగంతో యాప్ రూపొందించాం. అలాగే కల్తీ మద్యంపై దర్యాప్తునకు ఐదుగురు అధికారులతో సిట్ ఏర్పాటు చేశాం. కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్యల్లో నకిలీ మద్యం ఒకటి. గత ప్రభుత్వంలోని పెద్దలు... బలవంతంగా డిస్టలరీలు హ్యాండోవర్ చేసుకుని నేర సామ్రాజ్యాన్ని సృష్టించారు. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం దోపిడీపై సిట్ వేశాం. మద్యం విషయంలో ఇంకా కొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. నేరాలు చేయడం... ఎదుటి వారిపై నేరాల్ని మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. త్వరలోనే కల్తీ మద్యం నిగ్గు తేలుస్తా.



2

# ఆర్థిక రాజధాని.. విశాఖ

### 2047నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తాం

- ఒకే రాష్ట్రం- ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం
- హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లుపడితే.. విశాఖకు పదేళ్లు చాలు
- విశాఖకు భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి
- డేటా సెంటర్ శంకుస్థాపనలో ఐటీ మంత్రి నారా లోకేశ్




3

ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతామని, 2047నాటికి విశాఖ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన అనంతరం రిషికొండలోని ఏ1 గ్రాండ్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. "హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లుపైనే పట్టింది. కానీ, విశాఖ అభివృద్ధికి పదేళ్లకు మించిపట్టదు. అదీ మా కమిట్‌మెంట్. పెట్టుబడుల కోసం ఇప్పుడు మనం ఇతర రాష్ట్రాలతోనే కాదు.. ఇతర దేశాలతో పోటీపడుతున్నాం. ఈ కష్టాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి.

## 'ప్రపంచ కనెక్టివిటీకి కొత్త తరంగం'

అమరావతి (చైతన్య రథం): విశాఖపట్నంలో డిజిటల్ మౌలిక సదుపాయాలు, ప్రపంచ కనెక్టివిటీలో కొత్త తరంగాన్ని నెలకొల్పుతూ ఆంధ్రప్రదేశ్ మరో మైలురాయి పెట్టుబడిని సాధించడం ఆనందంగా ఉందని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "సిఫీ టెక్నాలజీస్ డేటా సెంటర్ డిజిటల్ ఆవిష్కరణలకు శక్తినిస్తుంది. మన ప్రతిభావంతులైన యువతకు అవకాశాలను సృష్టిస్తుంది. ప్రపంచ టెక్ మ్యాప్‌లో మనల్ని మరింత ముందుకు నడిపిస్తుంది. కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ చేరిక మన ప్రపంచ కనెక్టివిటీ పాదముద్రను బలపరుస్తుంది. ఆగ్నేయాసియా, అంతకుమించి మెరుగైన డిజిటల్ లింకేజీలను అనుమతిస్తుంది. ఈ దార్శనిక ప్రాజెక్టును విజయవంతం చేసిన ఐటీ మంత్రి నారా లోకేశ్‌ను మనసారా అభినందిస్తున్నాను. ఏపీ ప్రగతి చక్రాన్ని ముందుకు నడపటంలో భాగస్వామ్యమవుతున్న సిఫీ డేటా సెంటర్‌కు ఘన స్వాగతం" అని పేర్కొన్నారు.

## తప్పులుచేసి మాపైనే ఆరోపణలా?

- జగన్‌పై మంత్రి మండిపల్లి ధ్వజం



3



4

## చంద్రబాబు విజన్‌తో బీసీ సంక్షేమం?

- బీసీ, ఈడబ్ల్యుఎస్ మంత్రి సవిత

## మెరుగైన వైద్యం కోసమే సంస్కరణలు

- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



5

చైతన్యరథం

# ‘కల్తీ’ల ఆటలు సాగవు

- కల్తీ మద్యం కట్టడికి ‘ఏపీ ఎక్సైజ్ సురక్ష’ యాప్
- నకిలీ మద్యంపై లోతైన దర్యాప్తునకు ఐదుగురితో సిట్
- ఇప్పటికే షాకింగ్ వాస్తవాలు.. విచారణలో మరిన్ని నిజాలు
- ఆఫ్రికాలో అలవాటు పడ్డారు... ఆంధ్రాలో అమలు చేస్తున్నారు
- నేరాలు చేయడం... నెపాన్ని నెట్టేయడం అలవాటైంది
- ‘కల్తీ’లతో ప్రాణాలు తీసినవారిని గెలిపించారు.. మేం సస్పెండ్ చేశాం
- మీడియా సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): కల్తీ మద్యం ఆటలిక సాగవని, నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు “ఏపీ ఎక్సైజ్ సురక్ష” యాప్ తెచ్చినట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత పాలకులు ఎక్సైజ్ శాఖను సర్వనాశనం చేశారని... ఇప్పుడు దాన్ని గాడిలో పెట్టినా... వారసత్వంగా వచ్చిన సమస్యలను అధిగమించేందుకు టెక్నాలజీ వినియోగంతో యాప్ రూపొందించినట్టు వెల్లడించారు. అలాగే కల్తీ మద్యంపై దర్యాప్తునకు ఐదుగురు అధికారులతో సిట్ ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో “ఏపీ ఎక్సైజ్ సురక్ష” యాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యాప్ పనితీరును వివరించడంతోపాటు కల్తీ మద్యం కట్టడికి తీసుకుంటున్న చర్యలు.. మద్యం విషయంలో కొందరు చేస్తున్న కుట్రలను ముఖ్యమంత్రి వివరించారు. “కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్యల్లో నకిలీ మద్యం ఒకటి. గత ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఏరులై పారించింది. వ్యవస్థీకృతం చేసింది. వాణిజ్యపంటలా గత పాలకులు గంజాయిని పండించారు. గంజాయి సరఫరా చేశారు. గత ప్రభుత్వంలోని పెద్దలు... తమ మనుషులకు చెందిన కంపెనీల బ్రాండ్లనే అమ్మారు. బలవంతంగా డిస్టలరీలు హ్యాండోవర్ చేసుకున్నారు.. ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్సైజ్ వ్యవస్థను గాడిలో పెట్టాం. బెస్ట్ పాలసీ తెచ్చాం. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం దోపిడీపై సిట్ వేశాం. విచారణ జరుగుతోంది. గతంలో పొరుగు రాష్ట్రాలనుంచి మద్యం మన రాష్ట్రానికి వచ్చేది. గత పాలనలో నాణ్యమైన మద్యం లేకపోవడం, ధరలు విపరీతంగా ఉండటంతో పొరుగు రాష్ట్రాలనుంచి మద్యం దిగుమతి అయ్యేది. ఇప్పుడు అలాంటివన్నీ కంట్రోల్లో పెట్టాం. అయినా మద్యం విషయంలో ఇంకా కొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. నేరాలు చేయడం... ఎదుటి వారిపై నేరాల్ని మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు” అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### షాకింగ్ వాస్తవాలు తెలుస్తున్నాయి...

“ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఇప్పటివరకు 23మంది నిందితులను గుర్తించాం. వీరిలో 16మందిని అరెస్ట్ చేశారు. ఇబ్రహీంపట్నం కేసులో 12మంది నిందితులను గుర్తించి.. ఏడుగురిని అరెస్టు చేశారు. 4 పీటీ వారెంట్‌లు నమోదు చేశారు. ఈ కేసు మూలాల్లోకి పోతే షాకింగ్ వాస్తవాలు బయటకు వస్తున్నాయి. అరెస్టులతో మరిన్ని నిజాలు బయటకు వస్తాయి. తీగ లాగితే డొంక కదులుతోంది. దీనిపై మరింత విచారణ కోసం ఐదుగురు సభ్యులతో సిట్ వేస్తున్నాం. ములకలచెరువు ఘటన బయట పెట్టిందే మేము. అరెస్టులు చేసింది మేము. వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వెల్లడిస్తుందీ మేమే. సిట్ విచారణలో అన్ని నిజాలు బయటకు వస్తాయి. ఎవరూ తప్పించుకోలేరు. ఆఫ్రికాలో నకిలీ మద్యం తయారు చేయడానికి అలవాటు పడ్డారు. ఇక్కడ అమలు చేయాలని చూస్తున్నారు. ఈ కల్తీ మద్యం వెనుక ఎవ్వరున్నా చర్యలు తీసుకుంటాం, రాజీపడే ప్రసక్తే లేదు. మా పార్టీ వాళ్లపై ఆరోపణలున్నా.. సస్పెండ్ చేశాం. కుట్రల్లో భాగంగా శవ రాజకీయాలు చేస్తున్నారు. తండ్రి చనిపోతే శవ రాజకీయం చేశారు. గత ప్రభుత్వంలో కల్తీ మద్యం తాగి జంగారెడ్డిగూడెంలో 27మంది చనిపోతే ఎంక్వైరీ వేయలేదు. పోస్ట్‌మార్టం కూడా సరిగా నిర్వహించలేదు. ఇలాంటి వాళ్లు ఇప్పుడు శవ రాజకీయాలు చేసి రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. వాళ్లే కుట్రలు పన్నుతున్నారు. సీబీఐ ఎంక్వైరీ కావాలని అడుగుతున్నారు. ఇప్పటికే చాలా సీబీఐ కేసులున్నాయి. కాలక్షేపం చేయొచ్చని సీబీఐ విచారణ కావాలని పట్టుబడుతున్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యంవల్ల చాలామంది ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి. ఏలూరులో ఒకరు చనిపోయారని చెబితే నేను అలెర్ట్ అయ్యాను. పరీక్షలు చేయించాను. అనారోగ్య కారణాలవల్ల చనిపోయిన వాళ్లని కూడా కల్తీ మద్యంతో చనిపోయారని కుట్రలు పన్నుతున్నారు” అని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### తప్పు చేసిన వాళ్లను వదిలిపెట్టం...

“కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుంది. ఎక్కడా, ఎవ్వరితోనూ లాలూచీ పడం. తప్పు చేస్తే తన మన బేధం చూడం. వ్యాపారం చేసుకోవాలంటే చేయొచ్చు. కానీ ఒళ్లు దగ్గర పెట్టుకుని పద్ధతిగా వ్యాపారాలు చేసుకోవాలి. తప్పుడు ప్రచారాలు చేసిన వారి ఆటలు ఇక సాగనివ్వం. వాస్తవాలుంటే చర్యలు తీసుకుంటాం. కావాలని దుష్ప్రచారం చేస్తే వదిలి పెట్టం. ఎక్సైజ్ శాఖ సిబ్బంది కూడా సరిగా పని చేయాలి. ప్రతి చోటా చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ ఉంటాయి. మద్యం ఉత్పత్తిదారుల మొదలుకుని మద్యం విక్రయాలు చేసేవారంతా పద్ధతిగా పని చేయాలి. ఎక్సైజ్ అధికారులు కానీ.. సిబ్బందికానీ నిర్లక్ష్యంతో ఉంటే చర్యలు తప్పవు. తప్పు చేసిన వాళ్లు ఆఫీసర్లు కావచ్చు... రాజకీయ నేతలు కావచ్చు. కచ్చితంగా చర్యలుంటాయి. ఈ ప్రభుత్వంలో కూడా ఇలాంటివి జరిగాయని ప్రజలను నమ్మించడానికే ఈ కుట్రలు.

నేరాలు వాళ్లే చేస్తారు... వాటిని ప్రభుత్వంపై మోపుతున్నారు... ఆ తర్వాత అలజడి సృష్టిస్తున్నారు. ఇదేమన్నా కొత్తా... వివేకా హత్య విషయంలో ఏమైంది..? అలజడి సృష్టించాలని ప్రయత్నిస్తే ఎవ్వర్నీ ఊపేక్షించం. గతంలో ఓ బార్‌లో నకిలీ మద్యంతో మనుషులు ప్రాణాలు తీసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి గెలిపించారు. కానీ మేం ఆరోపణలు రాగానే పార్టీనుంచి సస్పెండ్ చేశాం. కరడుగట్టిన నేరస్తులు నేరాలు-ఘోరాలు చేసినా ధైర్యంగా అబద్ధాలు చెప్పగలరు. వీక్ స్పాట్స్, వీక్ పర్సన్స్‌ను ఎంచుకుని కుట్రలు పన్నుతున్నారు. అందుకే జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నా. గతంలో ఎవ్వరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నించారా..? నాటి పాలకులు ప్రశ్నించే అవకాశమిచ్చారా..? కానీ మేం ప్రశ్నలను ఆహ్వానిస్తాం. ఏమైనా లోటుపాట్లుంటే సరిదిద్దుకుంటాం” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### సిట్ దర్యాప్తుతో మరిన్ని వాస్తవాలు

“నకిలీ మద్యం కట్టడికి టెక్నాలజీ వినియోగించుకుంటున్నాం. అందుకే యాప్ తెచ్చాం. బార్ కోడ్ స్కాన్ చేస్తే ఆ మద్యం బాటిల్‌కు సంబంధించిన అన్ని వివరాలు వస్తాయి. రిటైల్ షాపుల్లో కూడా స్కాన్ చేసిన తర్వాతే మద్యం అమ్మాలనే విధానాన్ని తెస్తున్నాం. వినియోగదారులు కూడా మద్యం బాటిళ్ల వివరాలను యాప్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. మద్యం తయారీ తేదీ, టైమ్, బ్యాచ్ నెంబరు ఇలా అన్ని వివరాలు ఉంటాయి. ట్రెసబులిటీ, సర్టిఫికేషన్ కూడా ఉంటుంది. ఓ షాపునకు సరఫరా చేసిన మద్యం... వేరే షాపులో అమ్మడానికి కూడా వీల్లేదు. బెల్ట్ షాపులనేవి లేకుండా ఉండేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఈ యాప్ రేపట్నుంచే వినియోగదారులకు అందుబాటులోకి వస్తుంది. నకిలీ మద్యం కేసుపై దర్యాప్తు వేగవంతం చేసేందుకు, మరింత లోతుగా విచారణ జరిపేందుకు సిట్‌తో దర్యాప్తు చేయిస్తున్నాం. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఐపీఎస్ అధికారులు కె చక్రవర్తి, టి శ్రీనివాసరావు, మల్లికా గార్గ్ సిట్ దర్యాప్తు బృందంలో ఉంటారు. సిట్ దర్యాప్తుతో వాస్తవాలు వెలుగులోకి వస్తాయి” అని ముఖ్యమంత్రి అన్నారు.

# విశాఖకు పెట్టుబడుల వరద

- అందుకు కావాల్సిన మౌలిక వసతులపై దృష్టిసారించాలి
- మౌలిక వసతుల కల్పనకు నిర్దుష్ట ప్రణాళికలు రూపొందించండి
- ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులకు లోకేశ్ దిశానిర్దేశం



విశాఖపట్నం (చైతన్యరథం): రాబోయే కాలంలో విశాఖ రీజియన్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, ఇందుకు కావాల్సిన మౌలిక వసతులపై నిర్దుష్ట ప్రణాళికలు రూపొందించాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో విశాఖ కలెక్టరేట్ మీటింగు హాల్లో మంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విశాఖపట్టణం, అనకాపల్లి, విజయగరం, శ్రీకాకుళం జిల్లాలతో కూడిన రీజియన్ అభివృద్ధి, ఇతర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విశాఖపట్నం దశా దిశ మారేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. బెంగళూరు, పుణెలాంటి నగరాల్లో ఉండే ట్రాఫిక్ సమస్యలు ఇక్కడ ఉత్పన్నం కాకుండా చూడాలని, విస్తారమైన రోడ్లను అభివృద్ధి చేయాలని సూచించారు. “విశాఖకు పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయి. దానికి తగ్గట్టుగా మాస్టర్ ప్లాన్లు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలి. 30 ఏళ్ల భవిష్యత్తును ఊహించి ప్రణాళికలు రూపొందించాలి. ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయంతో కూడిన మేధోపరమైన చర్చ జరగాలి” అని మంత్రి పేర్కొన్నారు. వివిధ కంపెనీలు, అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కాబోతున్న రీజియన్‌లో 5లక్షల ఉద్యోగాలు యువతకు కల్పించటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోంది. కాబట్టి ఇక్కడి నేతలు, అధికారులు నిర్దుష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందిలేని విధంగా మిషన్ మోడ్‌లో అభివృద్ధి జరగాలని, ప్రజామోదానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో విశాఖ రీజియన్‌లో ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు అనువైన ల్యాండ్ బ్యాంకులను సిద్ధం చేయాలని అధికారులను మంత్రి లోకేశ్ ఆదేశించారు. సమావేశంలో ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్, శాసన సభ విప్ గణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏపీ గ్రోవర్స్ ఆయిల్స్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండిబాబ్జీ, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు విజయకృష్ణన్, రాంసుందర్ రెడ్డి, స్వప్నిల్ దినకర్ పుండర్కర్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ కెఎస్ విశ్వనాథన్, విశాఖపట్నం జేసీ కె మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక రాజధానిగా విశాఖ

- **2047నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తాం**
- **ఒకే రాష్ట్రం- ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం**
- **హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లుపడితే.. విశాఖకు పదేళ్లు చాలు**
- **విశాఖకు భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి**
- **డేటా సెంటర్ శంకుస్థాపనలో ఐటీ మంత్రి నారా లోకేశ్**




విశాఖపట్నం (చైతన్య రథం): ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతామని, 2047నాటికి విశాఖ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన అనంతరం రిషికొండలోని ఏ1 గ్రాండ్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. "ఇక్కడున్న ఐటీ ప్రొఫెషనల్స్‌కు, సీఈవోలకు హృదయపూర్వక ధన్యవాదాలు. నిజాయతీగా చెప్పాలంటే.. 1990ల్లో పలు ఐటీ సంస్థలు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సైబర్ టవర్స్‌ను నిర్మించారు. దీనివల్ల అనేక సంస్థలు హైదరాబాద్‌కు వచ్చాయి. హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లుపైనే పట్టింది. కానీ, విశాఖ అభివృద్ధికి పదేళ్లకు మించి పట్టదు. అది మా కమిట్‌మెంట్. కంపెనీలు తీసుకురావడం వెనుక ఉన్న శ్రమను ప్రజలు గుర్తించాలి. సిఫీ చైర్మన్ రాజు వేగేశ్నను 2017లో మొదటిసారి కాలిఫోర్నియాలో కలిశాను. ఆ సమయంలోనే మొదలైంది ఈ ప్రయాణం. ఆయనను ఏపీలోని విశాఖకు తీసుకొచ్చేందుకు నాకు ఎనిమిదేళ్ల సమయం పట్టింది. పెట్టుబడుల కోసం ఇప్పుడు మనం ఇతర రాష్ట్రాలతోనే కాదు.. ఇతర దేశాలతో పోటీపడుతున్నాం. ఈ కష్టాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు" అన్నారు.

**ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం**

"పెట్టుబడులు ఒక్కరోజులో రాలేదు. మంతెన రామరాజు, ఎన్ఆర్ఐ టీడీపీ నేత సాగర్ దొడ్డపనేని, కాటంనేని భాస్కర్ ఈ ప్రాజెక్ట్‌ను విశాఖపట్నానికి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారు. ప్రాజెక్ట్‌వెనుక ఎంతోమంది కృషి ఉంది. గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ 2047నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. విశాఖపట్నం ఏపీకి ఆర్థిక రాజధాని. ఇది మా అజెండా. ఒకే రాష్ట్రం- ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. ప్రజలు ఆ విధంగానే ఎన్నికల్లో తీర్పునిచ్చారు. 94 శాతం సీట్లతో విజయం సాధించాం. సమర్థ పాలనకు, ఉద్యోగాల సృష్టికి, విశాఖను ఆర్థిక రాజధానిగా చేయడానికి ప్రజలు స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు" అని నారా లోకేశ్ పేర్కొన్నారు.

**విశాఖ ప్రజలు ఎప్పుడూ టీడీపీతోనే ఉన్నారు**

"విశాఖ నగరంపై నాకు ప్రత్యేకమైన ప్రేమ ఉంది. 2019లో రాష్ట్రంలో, ఇతర ప్రాంతాల్లో మేం ఓడిపోయినా విశాఖ ప్రజలు మాత్రం మాతోనే ఉన్నారు. విశాఖ ప్రజలు ధైర్యవంతులు. 2014 సమయంలో హుద్‌హుద్ విపత్తు వచ్చినప్పుడు నగరం తీవ్రంగా నష్టపోయింది. అప్పుడు విశాఖ ప్రజలు నగర పునరుద్ధరణకు చంద్రబాబునాయుడికి ఎంతో మద్దతుగా నిలిచారు. ఆ సమయంలో ప్రధాని మోదీ సైతం నష్టాన్ని స్వయంగా చూశారు. విధ్వంసాన్ని అధిగమించిన ప్రజలు.. చిరునవ్వుతో చేతులూపుతూ స్వాగతం పలుకుతుంటే ఆనందంగా ఉంది. అదీ విశాఖ ప్రజల స్ఫూర్తి" అని మంత్రి లోకేశ్ కొనియాడారు.

**భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వస్తోంది**

"గత 17 నెలల్లో ఏపీకి వచ్చిన 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్లో 50 శాతంకంటే ఎక్కువగా గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌కు వచ్చాయి. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ విశాఖకు వస్తోంది. భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖపట్నానికే వస్తోంది. దీనివల్ల శక్తివంతమైన ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. సూపర్ సిక్స్ హామీల్లో చెప్పినట్లుగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యం. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం" అని లోకేశ్ ప్రకటించారు.

**ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ రైలులా దూసుకెళ్తోంది**

టీసీఎస్‌కు 99 పైసలకే భూమి కేటాయించారని కొంతమంది నన్ను విమర్శించారు. కొంతమంది కోర్టుకు కూడా వెళ్లారు. నేను ఇక్కడ రాజకీయాలు మాట్లాడదలుచుకోలేదు. ఆ పార్టీ ఏం చేసిందో అందరికీ తెలుసు. ఆ నిర్ణయంవల్ల కాగ్నిజెంట్, యాక్సెంచర్, సత్వా, గూగుల్‌వంటి సంస్థలు విశాఖకు వచ్చాయి. ఒక విధాన నిర్ణయం ఎన్నో మార్పులకు కారణమైంది. విశాఖకు ఇది ఎంతో కీలక సమయం. ఇది కేవలం డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే కాదు.. డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ రైలులా దూసుకెళ్తోంది. ఏపీ ఆర్థిక అజెండాకు ప్రధాని నరేంద్ర మోదీ సహకరిస్తున్నారు. కేంద్రం చేపట్టే ఆర్థిక సంస్కరణల్లో ఏపీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. విశాఖలో 3 లక్షలమంది యోగాంధ్ర నిర్వహించి గిన్నీస్ బుక్ వరల్డ్ రికార్డ్ సృష్టించాం. ఇది చూసి ప్రధాని ఆశ్చర్యపోయారు. ఇదీ విశాఖ ప్రజల నిబద్ధత" అని లోకేశ్ ఉద్వేగంగా ప్రకటించారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోగలిగాం**

"ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోగలిగాం. కేంద్రం స్టీల్ ప్లాంట్‌కు రూ.11వేల కోట్ల సాయం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.3వేల కోట్లు అందించింది. మూడు ఫర్నేస్‌లు ఇప్పుడు పనిచేస్తున్నాయి. వందశాతం సామర్థ్యంతో నడిపి ప్లాంట్‌ను లాభదాయకంగా మారేలా చేస్తాం. నిధులు అడగాల్సిన అవసరం రాకూడదు. ఇదే మా లక్ష్యం. రూ.14వేల కోట్ల సాయం ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను రక్షించడమే కాదు.. అభివృద్ధి దిశగా తీసుకెళ్తాం. ఇది కేవలం ఏపీ ఆర్థిక వ్యవస్థకు మాత్రమే కాదు.. భారత్ ఆర్థిక వ్యవస్థకూ దోహదం చేస్తుంది. రైల్వే జోన్ సాధించాం. స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం. ఇప్పుడు టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్‌వంటి ఐటీ కంపెనీలు వస్తున్నాయి. వచ్చే మూడు నెలల్లో విశాఖకు మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఏ ఒక్క పెట్టుబడి పొరుగు రాష్ట్రాలకు వెళ్లకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఇది తొలి అడుగు మాత్రమే. మొత్తం ఎకో సిస్టమ్ రావాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం పనిచేస్తుంది" అని మంత్రి లోకేశ్ ఉద్ఘాటించారు.

కార్యక్రమంలో సిఫీ చైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్ రాజు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఐటీ కమ్యూనికేషన్ అండ్ ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విశాఖకు తరలివచ్చిన మరో ప్రతిష్టాత్మక సంస్థ




## సిఫీ ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖకు మరో అంతర్జాతీయ ప్రతిష్టాత్మక సంస్థ తరలివచ్చింది. దేశ కృత్రిమ మేధ సాధికారత దిశగా విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు విద్య, ఐటీ మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. భీమిలి నియోజకవర్గం రుషికొండ, మధురవాడ ఐటీ పార్క్‌లోని హిల్ నెంబర్3లో సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ ఏర్పాటు చేయబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్‌తోపాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. ముందుగా మధురవాడలోని ఐటీ పార్క్‌కు చేరుకున్న మంత్రి నారా లోకేశ్‌కు మంగళవాయిద్యాలతో సంస్థ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణల మధ్య ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్‌తో పాటు, రుషికొండలో ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాకవల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా విశాఖ రూపుదిద్దుకోవడంతోపాటు సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది. నాస్ డాక్‌లో నమోదైన దేశ ప్రముఖ డిజిటల్ ఐసీటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్.. ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1,500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్‌ను అభివృద్ధి చేయనుంది. తద్వారా వెయ్యిమందికిపైగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ సదుపాయంవల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీ మెరుగుపడనుంది. కార్యక్రమంలో సిఫీ ఛైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, సిఫీ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ చెన్నకేశవ్‌తో పాటు ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పెన్మత్స విష్ణుకుమార్ రాజు, పి గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, గంటా రవితేజ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఐటీసీ అండ్ ఈ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, విశాఖ కలెక్టర్ హరీంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు ఎన్ యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను

# బలపేతం చేయాల్సిన తరుణమిది!

- విశాఖను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దాలనేదే లక్ష్యం
- 10 లక్షల కోట్ల పెట్టుబడుల్లో సగం విశాఖ రీజియన్‌కే వస్తున్నాయి
- ఇందుకు కావాల్సిన మౌలిక సదుపాయల కల్పనపై దృష్టిపెడతాం
- టీసీఎస్, కాగ్నిజెంట్‌లకు 99 పైసలకే భూకేటాయింపు తప్పా?
- మీడియా సమావేశంలో ప్రశ్నించిన మంత్రి నారా లోకేశ్

విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖకు పెద్దఎత్తున పెట్టుబడులు వస్తోన్న నేపథ్యంలో విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విశాఖ రీజియన్‌లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, ఎకో సిస్టమ్‌పై ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో విశాఖ కలెక్టర్ కార్యాలయంలో మంత్రి సమీక్షించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. "విశాఖలో సిఫీ ఆధ్వర్యంలో డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేశాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖలో పెట్టుబడులు, అభివృద్ధి విషయంలో వేగంగా పరిగెడుతున్నాం. టీసీఎస్, కాగ్నిజెంట్ విషయంలో ఇప్పటికే కమిట్‌మెంట్ అయింది. ఏఎన్ఎస్ఆర్ సత్వా, యాక్సెంచర్, గూగుల్, సిఫీ, ఆర్సెల్లర్ మిట్టల్‌తోపాటు ఫార్మాలో సుమారు 5 కంపెనీలు పెట్టుబడులు పెట్టనున్నాయి. సుమారు 10 లక్షల కోట్ల పెట్టుబడులకు మేం ఒప్పందాలు చేసుకున్నాం. ఇందులో 50 శాతం గ్రేటర్ విశాఖ ఎకనామిక్ రీజియన్‌కు వస్తున్నాయి. అభివృద్ధి పట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం" అని స్పష్టం చేశారు.




### విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను బలోపేతం చేయాలి

"సీఐఐ భాగస్వామ్య సదస్సును నవంబర్ 14, 15ల్లో విశాఖలో నిర్వహిస్తున్నాం. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నాం. రాబోయే రోజుల్లో విశాఖకు, ఏపీకి పెద్ద ప్రకటనలు వస్తాయి. అందులో ఎలాంటి సందేహం లేదు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను బలోపేతం చేయాలి. ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీ అవ్వాలంటే అందులో గ్రేటర్ విశాఖ రీజియన్ కనీసం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ అవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మేం ప్యాలెస్‌లు కట్టేందుకు విశాఖకు రాలేదు. ప్రజలకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించేలా పెట్టుబడులు తీసుకురావాలి, వాటిని గ్రౌండ్ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం" అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

### వైసీపీ ఐదేళ్లలో తీసుకురాలేని పరిశ్రమలను 16 నెలల్లోనే తెచ్చాం

"నవంబర్‌లో టీసీఎస్ సంస్థ ప్రారంభం కానుంది. కాగ్నిజెంట్ సీఈవో కూడా నవంబర్‌లో వస్తున్నారు. వారి కొత్త ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తున్నాం. డిసెంబర్‌లో వారి డెవలప్‌మెంట్ సెంటర్ కూడా ప్రారంభించబోతున్నారు. గూగుల్ విషయానికి వస్తే రేపు ఢిల్లీకి వెళ్లి పెద్దఎత్తున ప్రకటన చేయబోతున్నాం. 99 పైసలకే ఎకరా భూమి కేటాయిస్తున్నారని నాపై ఆరోపణలు చేస్తున్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్‌కు 99 పైసలకే భూమి ఇవ్వడం తప్పా అని నేను వారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. వైసీపీ ఐదేళ్లలో తీసుకురాలేని పరిశ్రమలను మేం 16 నెలల్లోనే తీసుకువచ్చాం. అది మా చిత్తశుద్ధి. ప్రతి సంస్థను మేం గ్రౌండ్ చేస్తాం. నాలుగు జిల్లాల కలెక్టర్లతో సమీక్షించాం. గ్రేటర్ ఎకనామిక్ రీజియన్‌కు కావాల్సిన ఎకో సిస్టమ్‌పై చర్చించాం. రోడ్లు, ప్రభుత్వ భూముల వివరాలపై చర్చించాం" అని లోకేశ్ పేర్కొన్నారు.

"విశాఖలో రాబోయే ఐదేళ్లలో ఐటీ రంగంలో ఐదు లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఇది చేయాలంటే సమగ్ర ప్రణాళిక అవసరం. ఆ దిశగా మేం పనిచేస్తున్నాం. ఒకే రాష్ట్రం- ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ నినాదంతో నాడు మీ ముందుకు వచ్చాం. 94శాతం సీట్లతో మమ్మల్ని గెలిపించారు. దానిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా ముందుకు తీసుకెళ్తాం. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసి యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. వైసీపీ అరాచకాలను ప్రజల ముందు ఎండగడతాం. నకిలీ మద్యం విషయంలో కూడా చాలా పెద్ద తతంగం ఉంది. హోంవర్క్ జరుగుతోంది. ప్రజాకోర్టులో వారిని దోషిగా నిలబెడతాం" అని మంత్రి లోకేశ్ హెచ్చరించారు.

## బలమైన బంధానికి అద్భుతమైన ముందడుగు!

- ఏపీ-సింగపూర్ మధ్య విమాన సర్వీసుపై టీడీఎఫ్ఎస్
- ముఖ్యమంత్రి, కేంద్రమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు
- దీర్ఘకాల ఆకాంక్షకు వాస్తవరూపంపట్ల టీడీఎఫ్ఎస్ ఆనందం

సింగపూర్ (చైతన్య రథం): విజయవాడ మరియు సింగపూర్ మధ్య నాన్‌స్టాప్ విమాన సర్వీసును ప్రారంభించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడికి సింగపూర్ తెలుగుదేశం ఫోరం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. విజయవాడ మరియు సింగపూర్ మధ్య దీర్ఘకాలంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రత్యక్ష విమాన సర్వీసును ప్రారంభించేందుకు చొరవ తీసుకున్న ఐటీ మంత్రి నారా లోకేశ్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, భారత ప్రభుత్వానికి టీడీఎఫ్ఎస్ కృతజ్ఞతలు ప్రకటించింది. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ.. గత కొన్నేళ్లుగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లోని వివిధ నాయకులకు ప్రత్యక్ష విమాన సర్వీసు కోసం అభ్యర్థిస్తూ వచ్చామని గుర్తు చేసుకుంది. ప్రపంచ కనెక్టివిటీని బలోపేతం చేసే సంకల్పంలో భాగంగా.. దీర్ఘకాల ఆకాంక్షకు ఇప్పుడు వాస్తవరూపం ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వ దార్శనికత, నిబద్ధత స్పష్టమవుతోందని ప్రకటనలో పేర్కొంది. ఏపీ-సింగపూర్ మధ్య వాణిజ్యం, పర్యాటకం, పెట్టుబడి, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడానికి చూపించిన చొరవ ఒక అద్భుతమైన మైలురాయిగా అభివర్ణించింది. ఏపీ-సింగపూర్ మధ్య ప్రత్యక్ష విమాన సర్వీసుతో బలమైన ఆర్థిక, ప్రజలమధ్య సంబంధాలను పెంపొందించడం సాధ్యమవుతుందని, తెలుగు ప్రవాసులు, వ్యాపార సోదరులు, ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేసింది. రాష్ట్ర పురోగతి, శ్రేయస్సు, అంతర్జాతీయ ఏకీకరణను ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నాయకత్వానికి మద్దతు ప్రకటిస్తూ.. దీర్ఘకాల ఆకాంక్షను నెరవేర్చిన ఎన్డీయే ప్రభుత్వానికి టీడీఎఫ్ఎస్ విడుదల చేసిన ప్రకటనలో హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది.

## క్రికెట్ స్టేడియంలో లోకేశ్ సందడి






- స్టేడియం 'ఏ-గ్యాలరీ స్టాండ్'కు మిథాలిరాజ్ పేరు
- మూడో నంబర్ గేట్'కు రావి కల్పన పేరు
- స్టాండ్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరైన లోకేశ్
- భారత్- ఆస్ట్రేలియా మహిళల వన్డే మ్యాచ్‌ను వీక్షించిన మంత్రి

విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేశ్ సందడి చేశారు. విశాఖలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ పేరుతో 'ఏ-గ్యాలరీ స్టాండ్'తో పాటు మరో క్రికెటర్ రావి కల్పన పేరుతో 'మూడో నెంబర్ గేట్'ను ఐసీసీ ఛైర్మన్ జై షాతో కలిసి మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీసీఐ అధ్యక్షులు మిథున్ మన్హాస్, ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్, ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ పాల్గొన్నారు. అనంతరం భారత్- ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మహిళల వన్డే ప్రపంచ కప్ మ్యాచ్‌ను జై షాతో కలిసి మంత్రి నారా లోకేష్ వీక్షించారు.

## చంద్రబాబు విజన్‌తో బీసీ సంక్షేమం

- చేనేత, లేపాక్షి రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- బీసీ హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలకు చర్యలు
- బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ మంత్రి సవిత



రాజమండ్రి (చైతన్యరథం): రాష్ట్రంలోని బీసీ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోందని, సంబంధిత చర్యలు వేగంగా కొనసాగుతున్నాయని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఆదివారం తూర్పు గోదావరి జిల్లాలో అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ, హాస్టల్స్ పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. దోమల నివారణ, మెస్‌ల పరిశుభ్రత, శుద్ధజల సరఫరా వంటి అంశాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. సీఎస్ఆర్ భాగస్వామ్యంతో హాస్టల్స్ అభివృద్ధికి చర్యలు, చేనేత, లేపాక్షి ఉత్పత్తులకు మార్కెట్ లింకులు, ఆప్కో ద్వారా రెడీమేడ్ వస్త్రాల విక్రయాలు వంటి రంగాల్లో ముందడుగు వేస్తున్నామని మంత్రి వెల్లడించారు.

కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లో పథకాల అమలు మరింత వేగం పుంజుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అధికారులు హాస్టల్స్, గురుకుల పాఠశాలలు తరచూ సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థుల వసతి పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కార్పొరేష న్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, బీసీ కోఆపరేటివ్ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి బి.శశాంక, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, ఆప్కో జీఎం కే.పెద్దిరాజు, ఏబీసీడబ్ల్యూవో ముత్యాల సుబ్బారావు, లేపాక్షి అధికారులు, మూడు జిల్లాల క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో టెక్ హబ్‌గా విశాఖ

- ఏపీలో ఏఐ, డిజిటల్ టెక్ విప్లవానికి నాంది
- గత ప్రభుత్వం కన్నా రికార్డు స్థాయి పెట్టుబడులు
- అభివృద్ధి వికేంద్రీకరణతో పారిశ్రామిక గుర్తింపు
- ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర



అమరావతి (చైతన్యరథం): ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజం గూగుల్ రాకతో విశాఖ టెక్ హబ్‌గా మారనుందని ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధికి ఇదొక చారిత్రాత్మక మైలు రాయిగా నిలిచింది. పరిశ్రమల ప్రోత్సాహానికి ప్రాధాన్యం ఇస్తూ.. రాష్ట్రానికి గ్లోబల్ కంపెనీలను తీసుకురావడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి ఫలితమే ఇందుకు నిదర్శనమన్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ రాకతో ఐటీ రంగం విప్లవాత్మక మార్పు సాధించినట్లే.. విశాఖలో గూగుల్ రాకతో రాష్ట్రం డిజిటల్ టెక్ రంగానికి కేంద్రంగా మారనుంది. రూ.55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్‌ను గూగుల్ నిర్మించనుంది. ఇది రాష్ట్ర ప్రతిష్టను పెంచి వేలాది మంది యువత కు ప్రపంచస్థాయి ఉద్యోగావకాశాలు కల్పించనుంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రభుత్వం రూపొందించిన అత్యుత్తమ పాలసీలు, సింగిల్ విండో క్లియరెన్స్, పరిశ్రమలకు అనుకూ లమైన వాతావరణం కల్పించడం వంటి చర్యలు వల్లే గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి అడు గుపెడుతున్నాయి. గత ప్రభుత్వం ఐదేళ్లలో సాధించలేనంత పెట్టుబడులు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లోనే అధిగ మించడం రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమర్థ నాయకత్వానికి నిదర్శనం. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ప్రభుత్వం అన్ని ప్రాంతాలకు ఒక ప్రత్యేక పారిశ్రామిక గుర్తింపు ఇస్తుంది. అమరావతిలో క్వాంటం వ్యాలీ, విశాఖలో ఏఐ, టెక్ హబ్, తిరుపతిలో ఎలక్ట్రానిక్స్ హబ్, ఇవన్నీ ఏపీ అభివృద్ధికి నాంది పలుకనున్నాయని తెలిపారు.

# భువనేశ్వరి అమ్మకు అభినందనలు

**అవార్డుకు ఎంపిక గర్వకారణం: హోంమంత్రి వంగలపూడి అనిత**




అమరావతి (చైతన్యరథం): సామాజిక సేవలో సామాన్యులకు విశేష సేవలందిస్తూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ 2025 సంవత్సరానికి అందించే డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపికైన నారా భువనేశ్వరికి హోంమంత్రి వంగలపూడి అనిత ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. సామాజిక సేవతో సమున్నత శిఖరాలకు చేరిన మా నారా భువనేశ్వరి అమ్మకు అభినందనలు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తలసేయిమియా బాధితుల సంక్షేమం కోసం కృషి చేస్తూనే..మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ సామాజిక సాధికా రతకు పాటుపడుతున్న వ్యక్తిగా మీకు ఇంతటి అత్యున్నత గౌరవం దక్కడం తెలుగు మహిళలుగా మా అందరికీ గర్వకారణం. మీ స్ఫూర్తితో మరెంతోమంది సమాజసేవ వైపు అడుగులేస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చేయడం అభినందనీయం. భవిష్యత్తులో మీరు మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# డేటా సెంటర్ల హబ్‌తో యువతకు కొలువులు

**టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామమల్లిక్‌నాయుడు - భవితకు బాట వేసిన మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు**



విశాఖపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామమల్లిక్‌నాయుడు తెలిపారు. విశాఖ డేటా సెంటర్ల హబ్‌గా రూపుదిద్దుకోనుందని, విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా శరవేగంగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాక వల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకోనుంది. సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది.. రాష్ట్రంలో సాంకేతిక రంగం అభివృద్ధిలో భాగంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, నాస్ డాక్‌లో నమోదైన దేశ ప్రముఖ డిజిటల్ ఐసీటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ నిర్మించబోయే 50 మెగా వాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు ఆదివారం శంకుస్థాపన చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్‌ను సిఫీ అభివృ ద్ధి చేయనుంది. తద్వారా మన ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తూ.. ఎడ్జ్ స్థాయిలో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించే అవకాశం కల్పిస్తుంది. భారతదేశంతో పాటు ఆగ్నేయాసియాలోని సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయ్‌లాండ్ వంటి దేశాల మధ్య త్వరిత గతిన డేటా ప్రాసెసింగ్ చేస్తూ విశాఖ సీఎల్ఎస్ వ్యూహాత్మక ల్యాం డింగ్ పాయింట్‌గా పనిచేస్తుందని తెలిపారు.

# టీడీపీ కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివి

- చంద్రబాబు, లోకేష్ అండగా ఉన్నారు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- ప్రమాద మృతుడి కుటుంబానికి రూ.5 లక్షలు



కొండపి (చైతన్యరథం): టీడీపీ జెండా మోసిన ప్రతి కార్యకర్త కు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, యువనేత లోకేష్ అండగా ఉన్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజ నేయస్వామి అన్నారు. ఇటీవల ప్రమాదంలో మృతిచెందిన పొన్న లూరు మండలం తిమ్మపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మాధవ నోసినా కుటుంబసభ్యులకు ఆదివారం నాడు టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యా లయంలో కార్యకర్తల సంక్షేమ బీమా రూ.5 లక్షల చెక్కును మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా టీడీపీ కార్యకర్తల కోసం యువనేత లోకేష్ సంక్షేమ నిధి ఏర్పాటు చేశారు. కార్యక ర్తలకు ఏ కష్టమొచ్చినా లోకేష్ తామున్నాననే భరోసా ఇస్తున్నారు. టీడీపీ కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివి. టీడీపీ కార్యకర్తల నిబద్ధత, త్యాగాలు, సేవలను ప్రత్యర్థులు సైతం ప్రశంసిస్తున్నా రని అన్నారు. ఈ సందర్భంగా మాధవ నోసినా కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, డోలా బాల వీరాంజనేయస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

# మెరుగైన వైద్యం కోసమే సంస్కరణలు



- పీపీపీ విధానంపై జగన్ అసత్య ప్రచారాలు
- ముఖ్యమంత్రి సహాయ నిధితో కార్పొరేట్ వైద్యం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- 124 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు

అద్దంకి (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదల కు మరింత మెరుగైన కార్పొరేట్ వైద్యం అందుతుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి ఆదివారం 124 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు. అనారోగ్యానికి గురైతే అది కుటుంబ ఆర్థిక స్థితిపై భారం పడుతుందన్నారు. పేదలకు అటువంటి ఆర్థిక పరమైన, ఇతర ఇబ్బందులు తొలగించేందుకే వైద్య, ఆరోగ్య శాఖలో సీఎం చంద్రబాబు అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు వివరించారు. రూ.69 లక్షల విలువైన చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు తీసుకొచ్చిన సంస్కరణలపై వైసీపీ అధినేత జగన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే కూటమిపై అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలలను వేగంగా పూర్తి చేసేందుకు పీపీపీ విధానాన్ని తీసుకొచ్చారని స్పష్టం చేశారు. వైద్య కళాశాలలు త్వరితగతిన పూర్తయితే మరింత ఎక్కువ మంది ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ చర్యలపై విష ప్రచారం చేయడమే కాకుండా., పీపీపీ విధా నంలో వైద్య కళాశాలలను నిర్మాణం చేసేందుకు ముందుకు వచ్చే సంస్థలను కూడా జగన్ రెడ్డి బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన విధంగానే ఇప్పు డు కూడా రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేసేందుకు ప్రయత్ని స్తున్నారని ఆరోపించారు.

# తప్పులు చేసి మాపైనే ఆరోపణలా?


- కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధమా?
- జగన్‌రెడ్డికి మంత్రి మండిపల్లి సవాల్
- కల్తీ మద్యంపై చేస్తున్న అసత్యాలపై ధ్వజం




రాయచోటి (చైతన్యరథం): కల్తీ మద్యంలో జగన్‌రెడ్డి ఆరోపణలపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఖండించారు. జగన్‌రెడ్డి మీటింగ్ పెట్టి పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి మా నాయకుడు చంద్రబాబు, మా యువ నాయకుడు నారా లోకేష్, మంత్రిగా ఉన్న తనపైన ఆరోపణలు చేశారు.. నేను ఛాలెంజ్ చేస్తున్నా.. కాణిపాకం వెళ్లి వినాయకుని వద్ద ప్రమాణానికి సిద్ధమా అని ప్రశ్నించారు. నకిలీ మద్యంలో మేము భాగస్వా మ్యం అయి ఉంటే ఆ దేవుడే మమ్మల్ని చూసుకుంటాడు..మీరు తప్పులు చేసి మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే మాపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏ రోజైనా, ఏ విషయంలో అయినా మా పార్టీలో ఉన్న నాయకులు చిన్న తప్పు చేసినా మా ముఖ్యమంత్రి చర్యలు తీసు కుంటారు.. ములకల చెరువు ఘటనలో కూడా ఎక్సైజ్ చట్ట పరిధిలో ఎవరు తప్పు చేసినా వారిని తీసుకొచ్చి శిక్షిస్తాం..ఇందులో భాగంగానే టాస్క్ ఫోర్స్ పనిచేస్తోంది.. ఇందులో తప్పు చేసిన వారందరినీ విచా రించి జైలుకు పంపడం జరిగింది..మీ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితులు లేవనెత్తి ఉండి ఉంటే మీరు ఇలా చేసి ఉంటారా? ఆ రోజు ఒక దళిత డ్రైవర్‌ను చంపిన ఎమ్మెల్సీని ఈరోజు మీ వెంట పెట్టుకుని తిప్పలేదా? ఆరోజు అతనిపై ఏమైనా చర్యలు తీసుకున్నారా? అని ప్రశ్నించారు. నెల్లూరు జిల్లాలో ఒక మహిళా శాసన సభ్యురాలిని ఒక మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే అసభ్యకరంగా మాట్లాడిన ఘటనను రాష్ట్రంతో పాటు భారతదేశ వ్యాప్తంగా వ్యతిరేకిస్తే ఘటన జరిగిన ఒక నెలకే వాళ్ల ఇంటికి వెళ్లి ఆయనతో విందు చేసు కుని వెళతారా? రౌడీలను, కూనీ కోరులను, మాఫియాను పెట్టుకుని తప్పులు చేసేది మీరు.. మేము చిత్తశుద్ధితో పనిచేస్తూ ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నాం.. సర్పంచ్ స్థాయి నుంచి మాజీ ముఖ్యమంత్రి స్థాయి నాయకుడు వరకు ఎప్పుడో పాత ఫొటోలు పెట్టి ట్యాగులు చేస్తూ సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్నారు.. మద్యం కుంభకోణానికి సంబంధించి న డబ్బు మేము వాడినా, మా అకౌంట్‌లోకి జమ అయినా, మేము తప్పు చేశామని తేలినా దేనికైనా సిద్ధమని తెలిపారు.

# విద్యార్థులు ప్రతిభావంతులుగా రాణించాలి

## కార్మికశాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ పిలుపు




రాజమహేంద్రవరం, (చైతన్యరథం): విద్యార్థులు ఉపకార వేతనాలను స్ఫూర్తి గా తీసుకోవాలని బీసీ సంక్షేమ శాఖామాత్యులు సంజీవరెడ్డి సవిత, కార్మికశాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్, తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర శెట్టిబలిజ అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అధ్యక్షతన జరిగిన ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ప్రతిభ కనబరచిన శెట్టి బలిజ సంఘీయ విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం ఆదివారం సాయంత్రం స్థానిక గోదావరి గట్టుకు సమీపంలో ఉన్న త్యాగరాయ నారాయణ దాస సేవా సమితి కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీసీ సంక్షేమ శాఖామాత్యులు సంజీవరెడ్డి సవిత, కార్మికశాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్, తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీలకు వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. గత ప్రభుత్వం బీసీలకు ఏం చేసిందో చెప్పాలన్నారు. ఈ రోజు ఈ ఉపకారం వేతనం ఒక ఆర్థిక సహకారంగా కాకుండా ఒక ప్రోత్సాహంగా విద్యార్థులు భావించి అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ పోరాట పటిమ కలిగిన నగరం రాజమండ్రి అని అన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థుల ను ప్రోత్సహించే ఉద్దేశ్యం తో కుడుపూడి సత్తిబాబు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషించ దగిన విషయమన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ, తెలుగు దేశం పార్టీ అంటే బీసీ లని, బీసీ లంటే తెలుగు దేశం పార్టీ అన్నారు. బీసీలు రాజకీయంగా అభివృద్ధి చెందితేనే బీసీలు అభివృద్ధి చెందుతారని ఎన్ టీ ఆర్ బీసీ లకు రాజకీయాలలో అధిక ప్రాధాన్యం చేసారన్నారు. రాబోయే రోజుల్లో బీసీల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తన రాజకీయ ఎదుగుదలకు బీసీలు ఎంతగానో దోహదం చేసారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శాతాన్ని పెంచే ఉద్దేశ్యంతో తామీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టుమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం లో పదవ తరగతి లో ప్రతిభ కనబరచిన 230 మంది విద్యార్థులకు 13 లక్షల రూపాయల ఉపకార వేతనాలు అందించారు. అంతకు ముందు పలువురు ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఏపీ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ రెడ్డి అనంతకుమారి, గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురు మూర్తి, దెందులూరు జనసేన పార్టీ ఇంచార్జి వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల లక్ష్మి, నగర టీడీపి అధ్యక్షులు మజ్జి రాంబాబు, గోద్రెజ్ కంపెనీ ప్రతినిధి శ్రీనివాస్, ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న శెట్టిబలిజ రాష్ట్రస్థాయి డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో నెహ్రూను స్ఫూర్తిగా తీసుకోవాలి

## మంత్రి నిమ్మల రామానాయుడు కితాబు

జగ్గంపేట, (చైతన్యరథం): ఎవరికి ఏ అవసరం ఉందో తెలుసుకుని అది నెరవేర్చే నాయకుడు అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ముఖ్యమంత్రిని చంద్రబాబుని తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కోసం చాలా సార్లు కలిశారన్నారు. దీనితో 54 కోట్ల రూపాయలు మంజూరు చెయ్యాలని సీఎం ఆదేశాలు ఇచ్చారన్నారు. పాపారావు ఎత్తుపోతల పథకం ద్వారా 6 గ్రామాలకు 3,500ఎకరాలకు లబ్ది కలుగుతుందన్నారు. మంత్రి 519 జీవో ద్వారా 5 కోట్లతో కెనాల్ మరమ్మతుల కోసం మంజూరు చేయడం చేశామన్నారు. 1800 కోట్లు గత ప్రభుత్వం ఇ రిగేషన్ కు అప్పుగా ఇచ్చింది 10,40 లిఫ్ట్ లు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయి. కొన్ని మాత్రమే పని చేస్తున్నాయన్నారు. 780 కోట్లు ఇరిగేషన్ లిఫ్టల మరమ్మత్తులకు మంజూరు చేసామన్నారు. అన్నమయ్య, ప్రాజెక్ట్ లిఫ్ట్‌లు కొట్టుకుపోయి కొంత మంది ప్రాణాలు పోయాయన్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్‌కి ప్రమాదం ఏర్పడితే ఒక రూపాయి కూడా గత ప్రభుత్వం ఖర్చు చెయ్యలేదన్నారు.



# కొత్త టీచర్లకు సన్మానం

ఆముదాలవలస, (చైతన్యరథం): పట్టణంలో మెగా డీఎస్సీ పరీక్షలో ఎంపికైన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే కూన రవికుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవనీయమైనదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. తాజాగా ఎంపికైన ఉపాధ్యాయులు పిల్లలకు మంచి విద్యను అందించేందుకు కృషి చేయాలని, సమాజ అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని రవికుమార్ అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు విద్యావేత్తలు పాల్గొన్నారు.

# వైద్యవృత్తిని సేవాదృక్పథంతో చేపట్టాలి

## ఆర్ఎంపీ, పీఎంపీలకు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పిలుపు



దర్శి, (చైతన్యరథం): కురిచేడు రోడ్ లోని చలివేంద్ర కొండ వద్ద ఆర్ఎంపి, పి.ఎం.పి ప్రజా వైద్యుల సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాలుకు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ పేరులోనే ప్రజా వైద్యం ఉంది ఆ పేరును మనం నిలుపుకోవాలన్నారు. గ్రామాలలో ఆర్ఎంపీలు ప్రాణదాతలు అన్నారు. ప్రతి ఒక్కరికి ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా మీరే గుర్తొస్తారని ఆమె వివరించారు. ఆర్ఎంపీలు తమ వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలని తద్వారా గ్రామాలలో ప్రజా ఆరోగ్య సేవతో పాటు మన ఉపాధి కూడా ఉంటుందన్నారు. అంతేకానీ ఎలాంటి వృత్తి నైపుణ్యం లేకుండా కొందరు ఆర్ఎంపీలు డబ్బు కోసం ఈ వృత్తిలోకి వస్తున్నారని అది చాలా బాధాకరమని అలాంటి వారు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆమె హెచ్చరించారు. జబ్బులు గుర్తించడం చిన్నచిన్న వైద్య సేవలు అందించి మెరుగైన వైద్య సేవల కోసం డాక్టర్ పట్టా పొందిన ఉన్నత మైన డాక్టర్ల వద్దకు పంపించాలన్నారు. ప్రజల ప్రాణాలు పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కమిషన్ల కోసం వృత్తి గౌరవాన్ని పోగొట్టుకోవద్దని ఆమెతో పలికారు. ప్రతి గ్రామంలో ఆర్ఎంపీలు అంటే ఎంతో గౌరవభావం ఉంటుందని వారిని వారి ప్రాణదాతలుగా పరిగణిస్తారని ఆమె తెలిపారు. ప్రతి ఒక్క ఆర్.ఎం.పి ఒక గ్రామ ప్రాణదాతగా ప్రజా సేవకులుగా తమ వృత్తి ధర్మాన్ని పాటించాలని కోరారు. మీ అందరి అభివృద్ధి సంక్షేమం కోసం మీరు అడగగానే ఈ భవనానికి అవసరమైన స్థలాన్ని ఉచితంగా అందజేయడం జరిగిందని ఆమె వివరించారు. ప్రతి ఇంటికి మీరు వెళుతుంటారు ప్రతి వారి బాగోగులు తెలుసుకుంటారు మీరు మన కూటమి ప్రభుత్వం చేసే మంచి పనులను కూడా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తీసుకోవాలని మంచి ప్రభుత్వాన్ని మంచి నాయకులను మనం ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర అభివృద్ధిలో మీరంతా భాగస్వామిలు అవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు, వైద్య ఆరోగ్యశాఖ మంత్ర& సత్య కుమార్ యాదవ్ గారు కృషిని ప్రతి గడపకు తీసుకువెళ్లే బాధ్యతను మీరు తీసుకోవాలన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని అభివృద్ధికి అందరూ సమష్టిగా సహకరించాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో ఏ సమస్య వచ్చినా ముందు మీకే తెలుస్తుందని మీరు గ్రామంలోని సమస్యలకు నాకు వారదులుగా నిలవాలని ప్రతి సమస్యను దన దృష్టికి తేవాలని, ఆరోగ్యంతో పాటు సమాజ సేవలో ప్రతి వైద్యుడు సైనికుల్లాగా పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మరీ మరీ చెబుతున్నాను ఆర్ఎంపీ డాక్టర్లు ప్రజా వైద్యులుగా ప్రజలకు సేవ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, ఆర్ఎంపీ స్టేట్ అధ్యక్షుడు గోవింద రాజు, నాగేశ్వర రావు, ఆర్ఎంపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, నియోజకవర్గం లోని ఆర్ఎంపీలు డాక్టర్లు అందరూ పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన లక్ష్యం

కొవ్వూరు/తూర్పు గోదావరి, (చైతన్యరథం): తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆదివారం కొవ్వూరు నియోజకవర్గంలో శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తో కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పర్యటన నేపథ్యంలోచాగల్లు మరియు తాళ్లపూడి మండలాలకు చెందిన పది మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం ఆర్ఎఫ్ కింద రూ.4,50,500 విలువైన చెక్కులను మంత్రి చేతుల మీదుగా కొవ్వూరులో అందజేశారు. అనంతరం మంత్రి సవిత వాడపల్లి గ్రామంలోని బీసీ బాలుర వసతి గృహం మహాత్మా జ్యోతిరావు పూలే (ఎమ్.జె.పి.) గురుకుల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ "ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సంజీవరెడ్డిగారి సవిత సుడిగాలి పర్యటన**



ఎమ్.జె.పి. గురుకుల పాఠశాలలు స్థాపన జరుగుతోందని పేర్కొన్నారు. వాడపల్లి మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యతను పరిశీలించారు. "మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలవుతోందా? మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా?" అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం కావడంతో గురుకుల పాఠశాల వద్దకు వొచ్చిన విద్యార్థుల తల్లులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది . ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, మరింత మెరుగ్గా పౌర సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. స్త్రీ శక్తి మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో ప్రయోజనం పొందుతున్నామంటూ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రత కు ఆరోగ్య సంరక్షణ కు పెద్ద పీట వేసే క్రమంలో "ప్రతి వసతి గృహం, పాఠశాలలో సీసీ కెమెరాలు, మినరల్ వాటర్ ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సవిత తెలియ చేశారు. విద్యార్థులకు ప్రతి వారం వైద్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తల్లిదండ్రులతో విద్యార్థులు మాట్లాడేందుకు కాయిన్ బాక్స్ ఫోన్ సౌకర్యం కల్పించాం" అని తెలిపారు. ప్రస్తుతం అద్దె భవనంలో ఉన్న ఈ గురుకుల పాఠశాలకు త్వరలో స్వంత భవనం నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఆర్డీవో రాణి సుస్మిత, బీసీ సంక్షేమ అధికారి బి. శశాంక, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్వర్గీయ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకానికి శంకుస్థాపన

**పాల్గొన్న నీటిపారుల శాఖ మంత్రి నిమ్మల రమానాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట, (చైతన్యరథం): నియోజకవర్గంలో 3 కోట్ల 49 లక్షల రూపాయలతో జ్యోతుల పాపారావు నీటిపారుదల ప్రాజెక్టు శంకుస్థాపన చేయడం జరిగిందని తద్వారా 3, 500 ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆదివారం జగ్గంపేట నియోజకవర్గం లోని పురుషోత్తం పట్నం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం స్టేజ్ 2 పవర్ ప్రెషర్ మెయిన్ ద్వారా మామిడాడ ట్యాంకు నీటి సరఫరా చేసేందుకు జ్యోతుల పాపారావు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా మామిడాడ ట్యాంకు కు చేరే ఈ నీరు కేవలం ఒక మామిడాడ చెరువుకి పరిమితం కాకుండా దాని నుండి అనుసంధానమై ఉన్న కస్కెడ్ సిస్టం ద్వారా సీతారాముడు చెరువు, జగ్గవాని చెరువు, అచ్చన్న చెరువు వంటి కీలకమైన చెరువులన్నిటినీ నింపుతూ ఫలితంగా సుమారు 3,500 ఎకరాలకు శివారు ప్రాంత భూములకు నీరు అందించేందుకు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు. తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతులకు 54 కోట్లతో క్యాబినెట్లో ఆమోదం పొందడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు చేపడతామని ఆయన అన్నారు. తాళ్లూరు లిఫ్ట్ బాగు చేసి 30 వేల ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందిస్తామని ఆయన అన్నారు. డామేజ్ అయిన కాలవలు మరమ్మతులకు ఐదు కోట్ల రూపాయలు ఆపరేషన్ మేనేజ్మెంట్ కింద మంజూరు చేసి టెండర్లు పిలిచి డ్యామేజ్ అయిన పనులను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందడుగు వేస్తామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ శాఖకు 18 వేల కోట్లు బకాయిలు పెట్టారని వాటిని చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 1040 లిఫ్ట్ ఇరిగేషన్లు ఉంటే అందులో 240 లిఫ్ట్ ఇరిగేషన్లు మాత్రమే పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ లు మరమ్మతులు చేయడానికి 840 కోట్ల రూపాయలు అవసరం అవుతుందని ఆయన తెలిపారు. వీటన్నిటినీ బాగు చేసేందుకు టెండర్లు పిలవడంతో పాటు 10 సంవత్సరాల పాటు ప్రభుత్వమే ఈ లిఫ్టులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. 350 కోట్ల రూపాయలతో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజ్ గేట్లు ప్రమాద స్థాయిలో ఉన్నాయని వీటిని మరమ్మతులు చేసేందుకు 250 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం అన్ని ప్రాజెక్టులను నాశనం చేసిందని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి రాయలసీమలో అన్ని జలాశయాలు జల కళ తో ఉన్నాయని ఆయన అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు 350 కోట్లు పనులు చేపట్టడం ఆయన తెలిపారు.

పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనులు 1200 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.. పోలవరం ప్రాజెక్ట్ 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు . గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పట్టించుకోలేదని వాటన్నిటిని సరిదిద్దీ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు . ఈ ప్రభుత్వంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 3 కోట్ల 49 లక్షలతో జ్యోతుల పాపారావు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరీ చేసిందని దీని ద్వారా 3500 ఎకరాలు శివారు భూములకు నీరు అందించేందుకు అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. ఇదే కాకుండా తాళ్లూరి లిఫ్ట్ ఇరిగేషన్ కూడా 54 కోట్ల రూపాయలతో మంజూరు చేశామని ఆయన తెలిపారు. గతంలో ఈ ప్రాంతానికి నాలుగు పథకాలు తెచ్చుకుంటే ఇది ఐదవ పథకం అని దీని ద్వారా జగ్గంపేట నియోజకవర్గంలోని శివారు భూములకు నీరు చేరుతుందన్నారు. జగ్గంపేట నియోజకవర్గం కు ఈ ప్రభుత్వం లో ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్, ఇరిగేషన్ శాఖ సీఈకే. నరసింహమూర్తి, ఎస్ఈడి. ఏసుబాబు, ఈ ఈ డి శ్రీనివాసులు, డీఈవి ప్రసాద్ రావు, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ బాబు, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, సూరంపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, మండల పార్టీ అధ్యక్షులు జీనుమణి బాబు, వీరం రెడ్డి కాశిబాబు ఎంపీపీ తోట రవి, పిల్ల చంటిబాబు, కాంట్రాక్టర్ పవర్ సొల్యూషన్స్ విశ్వనాథం వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చాగల్లు, తాళ్లపూడి మండలం లోని పలు గ్రామాలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరయిన రూ. 4,50,500/- ల విలువ గల చెక్కులను అందజేసిన మంత్రి సంజీవరెడ్డిగారి సవిత, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

## ప్రజాభిమాని కాళ్ళ దొంగబాబు చిరస్మరణీయుడు

**కాంస్య విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నివాళులు**

కిర్లంపూడి, (చైతన్యరథం): జన జీవితంలో కాళ్ల వీరగణేశ్వరరావు (దొంగబాబు) ప్రస్థానం యువ రాజకీయ నాయకులకు ఆచరణీయమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ఆదివారం ఎమ్మెల్యే నెహ్రూ కుటుంబ సమేతంగా హాజరై దొంగబాబు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఘనంగా నివాళులు అర్పించారు. కిర్లంపూడి టౌన్ నాయకులు గుడాల శ్రీలత రాంబాబు, చదరం చంటిబాబు, తూము కుమార్, కుర్ల చినబాబు పర్యవేక్షణలో కాళ్ళ దొంగబాబు కుమారులు వెంకటేష్, భద్రాచలంతోపాటు చంటి, దుర్గా ప్రసాద్, గోవింద రాజుల ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ ఏర్పాట్లు జరిగాయి. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ కాంస్య విగ్రహంతో పాటు సుమారు పదివేల మందికి పైగా తన సొంత నిధులతో భోజన ఏర్పాట్లు చేశారు. పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాళ్ల దొంగబాబు అభిమానులు హాజరయ్యారు.



# యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి పెట్టుబడులే మంత్రి లోకేష్ లక్ష్యం



## విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

పల్నాడు, (చైతన్యరథం): పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం పెట్టుబడుల పరంగా, ఉద్యోగావకాశాల పరంగా వెనుకబడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి తిరిగి మంచి రోజులు వచ్చాయని ఆయన అన్నారు. యువతకు ఐటీ, పరిశ్రమ, విద్య రంగాల్లో విస్తృత అవకాశాలు కల్పించేందుకు లోకేష్ గారు చర్యలు చేపట్టడం హర్షణీయమని పేర్కొన్నారు. లోకేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ తిరిగి పెట్టుబడుల కేంద్రంగా నిలవబోతోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం దిశ మారిందని ప్రజలు ఇప్పటికే హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, యువత సాధికారత, పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. లోకేష్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి చేస్తున్న పర్యటనలు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నాయన్నారు. ఉన్నత విద్యావంతుడు లోకేష్ రాష్ట్రానికి పెట్టుబడులను తెచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన కోసం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనకు లోకేష్ గారు కృషి చేయడంతో పాటు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే పర్యటనల పై దృష్టి పెట్టడం హర్షణీయమన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని అమరావతి, పోలవరం పట్టిసీమ ప్రాజెక్టు ప్రాజెక్టులు, రాష్ట్రాన్ని పరిశుభ్రంగా పచ్చదనంతో నింపేందుకు ప్రణాళిక, కార్యాచరణలతో చంద్రబాబు నాయుడు ముందుకెళు తున్నారని చెప్పారు.

# బీసీల విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## శెట్టి బలిజ, గౌడ విద్యార్థుల ఆర్థిక ప్రోత్సాహ పంపిణీ కార్యక్రమంలో వాసంశెట్టి సుభాష్, సవిత, నిమ్మల, కుడిపూడి, వెల్లడి




రాజమహేంద్రవరం, (చైతన్యరథం): రాష్ట్రంలోబీసీ సామాజిక వర్గాల సంక్షేమానికి, వారి విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ లు అన్నారు. రాష్ట్ర శెట్టిబలిజ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో స్థానిక త్యాగరాజ గాన సభ కళ్యాణ మండపంలో ఆదివారం శెట్టి బలిజ, గౌడ విద్యార్థుల ఆర్థిక ప్రోత్సాహ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని శెట్టి బలిజ, గౌడ ఉప కులాల ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రులు సుభాష్, సవిత లు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అంటే బీసీలు, బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ స్వర్గీయ ఎన్టీఆర్ నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు అన్ని రంగాల్లోనూ బీసీల అభివృద్ధి కి దోహద పడ్డారన్నారు. బీసీ విద్యార్థులకు అభ్యర్థులకు అత్యున్నత శిక్షణ ఇస్తున్నామని దేశ ,విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలోనూ బీసీలు అధికంగా ఉండే ప్రాంతాల్లో కమ్యూనిటీ హాల్స్, ఇతర అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు గత ప్రభుత్వంలో బీసీల పట్ల జగన్ ప్రభుత్వం ఎన్నో కుటిల ప్రయత్నాలు చేసిందని, ఎన్నో పథకాలకు నిధులు తగ్గించిందని, ఊరు పేరు లేని, నిధులు లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందని, బీసీల ద్రోహి జగన్ అని వారు విమర్శించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీసీల అభివృద్ధికి, కార్పొరేషన్ నిధులు ఇవ్వడం, ఆదరణ పథకాలను పునరుద్ధించడం, స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు పెంచడం చేస్తామని అన్నారు. సొంత సామాజిక విద్యార్థుల అభివృద్ధికి ఆర్థిక ప్రోత్సాహక చేపట్టిన సత్తిబాబుకును వారు అభినందించారు. తొలుత మంత్రులను నిర్వాహకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. సభ అధ్యక్షత వహించిన శాసనమండలి మాజీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా బీసీల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ, పేద విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం చేస్తున్న సత్తిబాబుకు సి ఎస్ ఆర్ నిధులు ఇచ్చిన గోద్రెజ్ సంస్థ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ కులాల కార్పొరేషన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీల ,చైర్మన్లు, డైరెక్టర్లకు, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ సత్తిబాబు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతిలో చదివిన శెట్టిబలిజ, శ్రీశైన, యాత, ఈడిగ ప్రతిభ కనపర్చిన బీసీ విద్యార్థినీ , విద్యార్థులకు రూ.10,000, 5,000, 3,500 రూపాయల చొప్పున చెక్కులను 300 విద్యార్థులకు అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు అందజేశారు. సుమారు సుమారు సుమారు విద్యార్థులకు సుమారు 13 లక్షల రూపాయలను పంపిణీ చేశారు. కుటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాధ్యత తెలిసిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్

## మ్యాన్ హెూల్‌లో పూడిక స్వయంగా తీసిన ప్రజాప్రతినిధికి పెనమలూరు ప్రజల కితాబు



పెనమలూరు, (చైతన్యరథం): పెనమలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పోరంకి నుండి ఉయ్యూరు పార్టీ కార్యక్రమాల కోసం వెళుతున్న సమయంలో కంకిపాడు ఫ్లైఓవర్ ప్రాంతంలో నీళ్ళు నిలిచి ఉండటం చూసి వెంటనే కారు ఆపేశారు. నీరు నిలిచి ఉన్న ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ జాతీయరహదారి వెంబడి డ్రైనేజీలోకి వర్షపు నీరు వెళ్లేలా ఏర్పాటు చెందిన మ్యాన్‌హెూల్‌లో పేపర్లు చెత్త పూడుకుపోయి ఉండటం గమనించారు. వెంటనే తానే స్వయంగా ఆ చెత్తను తొలగించారు. డ్రైనేజీలోకి నిలిచి ఉన్న నీరు వెళ్లేలా చెత్తను తీశారు. సమాజం పట్ల, ప్రజల పట్ల బాధ్యత కలిగిన బోడే ప్రసాద్ గారు మాకు ఎమ్మెల్యేగా ఉండటం మా అదృష్టం అని పెనమలూరు నియోజకవర్గం ప్రజలందరూ కొనియాడుతూ, తమ కుటుంబసభ్యుడిగా చెప్పుకుంటారు. పెనమలూరు నియోజకవర్గంలో 15 నెలల కూటమి ప్రభుత్వం పాలనలో కోట్ల రూపాయల నిధులు అభివృద్ధికి సంబంధించి తీసుకువచ్చి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, అభివృధి చెందిన రోడ్లు డ్రైనేజీ పాడవకుండా నిరంతరం అభివృధి నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలపై పరిశీలన చేస్తూ, స్థానిక అధికారులు నాయకులకు సూచనలు చేస్తూ, అభివృధి చేయడమే కాదు చేసిన అభివృద్ధిని పాడవకుండా చూడాలని చెప్పే బాధ్యత గల నాయకుడు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అని ప్రజలు, కార్యకర్తలు చెప్పడం విశేషం.

# కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభం

రాప్తాడు, (చైతన్యరథం): ఇన్ఫిన్స్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కుట్టు మిషన్ల పంపిణీ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చేతుల మీదుగా అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఇలాంటి మహిళా సాధికారత కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఆత్మకూరు మండలంలోని గ్రామాలలో సుమారు 8వందల మంది మహిళలకు మొదటి విడత కింద కుట్టు మెషీన్లను 50శాతం సబ్సిడీ పై అందిస్తూ వారికి ఒక నెల రోజుల పాటు నిష్ణాతులైన ట్రైనర్లను నియమించి శిక్షణ ఇప్పిస్తున్నారన్నారు. శిక్షణ అనంతరం వారికి సర్టిఫికెట్లు అందిస్తారన్నారు. ఇలా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం చేపట్టనున్నామని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ విజయ్ కిషోర్, డైరెక్టర్ వన్నూరు స్వామి, మహబూబ్ బాషా, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సరస్వతి , కుళ్ళాయమ్మ, దాదా ఖలంధర్ తదితరులు పాల్గొన్నారు.



జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# నమ్మిన ప్రజలకు నమ్మకమైన ముఖ్యమంత్రి చంద్రబాబు

## కొత్త టీచర్ల సన్మాన సభలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి, (చైతన్యరథం): నవ్యాంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, ఇచ్చిన హామీకి అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న తొలి కీలక నిర్ణయాల్లో ఒకటిగా మెగా డీఎస్సీ ప్రకటించి, వేలాది ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడం రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలను రేకెత్తించింది. ఈ కార్యక్రమం పట్ల వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, డీఎస్సీ ద్వారా ఎంపికైె రేపటి నుంచే విధుల్లోకి అడుగుపెడుతున్న వెంకటగిరికి చెందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ "డీఎస్సీపై తొలి సంతకం చేయడం ద్వారా, చంద్రబాబు చిత్తశుద్ధి స్పష్టమయిందన్నారు. ఇది కేవలం ఉద్యోగ భర్తీ మాత్రమే కాదన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న యువత కల సాకారమన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఏర్పరచిన ప్రజల నమ్మకాన్ని గౌరవించిన విధంగా పనిచేస్తున్నారనడానికి ఇది నిదర్శనం," అని పేర్కొన్నారు. "కొత్తగా నియమితులైన టీచర్లు విద్యార్థుల జీవితాల్లో మార్పును తీసుకురావాలన్నారు. నాణ్యమైన విద్యను అందించాలన్నారు. సమాజం కోసం ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఈ తరం టీచర్లపై ఉందన్నారు. వెంకటగిరి నుండి ఎంపికైన ప్రతి టీచర్ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను," అని ఆయన తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలకు మంచి ఉపాధ్యాయులు అందించేందుకు ఈ నియామకాలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఇకపై ప్రభుత్వ విధానాలన్నీ యువత అభ్యున్నతికి దోహదపడేలా ఉంటాయని అన్నారు. నియోజకవర్గంలో టీచర్లుగా ఎంపికయిన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎమ్యీవోలు, ఏఎంసీ చైర్మన్, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, చేనేత రాష్ట్ర డైరెక్టర్, రూరల్, సైదాపురం మండలాల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, మాధవయ్యపాలెం, సైదాపురం పీఏసీఎస్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత దీపావళి పండుగ చేసుకుందాం

## స్వచ్ఛ్ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డ్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి పిలుపు




పుట్టపర్తి,(చైతన్యరథం): ప్లాస్టిక్ రహిత జిల్లాగా సత్యసాయి పుట్టపర్తినీ తీర్చిదిద్దుదామని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పుట్టపర్తి శిల్పారామంలో స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డ్స్ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం పుట్టపర్తిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు ఇక్కడి నుంచే నాంది పలుకుతామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి నిర్మూలనకు ప్లాస్టిక్ నిషేధమే ప్రథమ కర్తవ్యం అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ప్లాస్టిక్ నిషేధిత పుట్టపర్తిగా మార్చి కాలుష్యం లేని పట్టణంగా మారుద్దామని తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను మాత్రమే వాడే విధంగా ప్రజల్లో చైతన్యం రావాలని కోరారు. అలాగే ఈ దీపావళికి కాలుష్యం లేని టపాసులు వాడాలని అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దీపావళి పండుగ రోజుల్లో టపాసులు వల్ల కాలుష్యం పెరిగి వాతావరణం కలుషితం అవుతుందని తెలిపారు. వీటి వల్ల ప్రజలకు అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉందని వీటి వాడకాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల నేటి సమాజంలో క్యాన్సర్ బారినబడి ఎక్కువమంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా పూర్తిగా తగ్గించాలని కోరారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తామని పేర్కొన్నారు. చెట్లు నాటడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒక చెట్టు లక్ష కేజీల ఆక్సిజన్ ను ఉత్పత్తి చేస్తుందని ఉదాహరణగా ప్రజలకు వెల్లడించారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి మొక్కలు పెంపకాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సతీష్ కుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డు కార్యక్రమంలో కదిరి మున్సిపాలిటీ, చిలమత్తూరు పంచాయతీ కార్యాలయం తోపాటు పలువురికి అవార్డులను, ప్రశంస పత్రాలను అందజేశారు.

# ప్రజల మనసుల్లో చెరగని ముద్రవేస్తా

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టీకరణ



పెనమలూరు, (చైతన్యరథం): పెనమలూరు నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ పోరంకి అలివేలు మంగ గార్డెన్స్‌లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి 60.50 లక్షల రూపాయలతో రోడ్ల నిర్మాణం పూర్తి చేసి ఆదివారం ప్రారంభించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో ప్రజలకు అన్ని విధాలా అండగా ఉండేలా పని చేస్తున్నామన్నారు. సూపర్ 6 పథకాలు రూపంలో సంక్షేమం, అభివృద్ధి కోసం సంపద సృష్టిస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అనుక్షణం కష్టపడుతున్నామని, అంతిమంగా పెనమలూరు నియోజకవర్గంలో గతంలో కానీ, ఇక ముందు గాని శాసనసభ్యులుగా ఎవరొచ్చినా బోడే ప్రసాద్ అనే ఎమ్మెల్యే పని తీరు మెచ్చుకునేలా, ప్రతి ఒక్కరి మనస్సులో చోటు ఉండేలా పని చేస్తానని, ఆ రకంగా మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు, భావితరాల భవిష్యత్తు నాయకుడు లోకేష్ బాబు నడిపిస్తున్నారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు. వారి సహకారంతో ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయేలా పని చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నేతలు పాల్గొన్నారు.

## గుంటూరులో మన అమరావతి చిత్ర కళాప్రదర్శన




గుంటూరు, (చైతన్యరథం): ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల నేపథ్యంలో గుంటూరులోని శ్రీ సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ప్రాంగణంలో మన అమరావతి పేరుతో చిత్ర కళా ప్రదర్శన నిర్వహించనున్నట్లు పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రదర్శనలో తెలుగు సంస్కృతి, తెలుగు భాషా వైభవం. ఆంధ్రప్రదేశ్ కీర్తి, పర్యావరణం... ప్రకృతి సౌందర్యం వంటి అంశాలను ప్రతిబింబించే 'చిత్రకళా కృతులను' ప్రదర్శించేందుకు వర్ధమాన, ప్రముఖ చిత్రకారులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఏఐ ద్వారా రూపొందించిన చిత్రాలను ప్రదర్శనకు అంగీకరించబోమని స్పష్టం చేశారు. ఈ ప్రదర్శనలో పాల్గొనే ప్రతి కళాకారుడికి ప్రశంసా పత్రం, మహాసభల అభినందన పతకం అందజేయనున్నట్లు చెప్పారు. గీసిన చిత్రాలు పరిమాణం: గరిష్టంగా 24 907 ఉండాలని, ఫ్రేమ్ చేసి ప్రదర్శనకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రదర్శనలోని చిత్రాలు విక్రయిస్తే.. ఆ మొత్తాన్ని నేరుగా ఆయా కళాకారులకు అందజేయనున్నట్లు చెప్పారు. తెలుగు సాంస్కృతిక గౌరవాన్ని ప్రతిబింబించే ఈ మహత్తర కళా ప్రదర్శనలో కళాకారుల నుంచి విలువైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నామని కార్యదర్శి ధవేజీ, ముఖ్య సమన్వయకర్త పి.రామచంద్ర రాజు, సహ సమన్వయ కర్త బి.విద్యాసాగర్ తెలిపారు చిత్రకారులు తమ చిత్రాలను ఈ క్రింది చిరునామాకు 15 డిసెంబర్ 2025 కల్లా పంపాలని గజల్ శ్రీనివాస్ కోరారు.





చిలమత్తూరు మండలం తుమ్మలకుంటలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

# కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ఉద్యోగుల పక్షమే

**20 ఏళ్ల పంచాయతీ కార్యదర్శుల నిరీక్షణకు తెర, ఎమ్మెల్యే సునీత సమక్షంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం**



రాప్తాడు, (చైతన్యరథం): 20 ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తాజాగా క్యాబినెట్ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ రాప్తాడు నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే పరిటాల సునీత క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అక్కడ ఎమ్మెల్యే సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంపై పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. 20 ఏళ్లుగా తాము పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నామని.. తమకు ఇప్పటికైనా న్యాయం జరుగుతుందని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాభివృద్ధి కోసం పని చేస్తోందని అన్నారు. తాజాగా క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి 13వేల 351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర గ్రామ పంచాయతీలుగా మార్చే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. గతంలో పంచాయతీలను 7వేల 244 క్లస్టర్లుగా గుర్తించారని.. ఇకనుంచి ప్రతి పంచాయతీ స్వతంత్ర పంచాయతీగా కొనసాగనుందన్నారు. ఇప్పటికే పంచాయతీల పునర్విభజన కోసం నియమించిన కమిటీ 13వేల 351 పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా విభజించిందని, అర్బన్, గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 పంచాయతీలుగా గుర్తిస్తారన్నారు. అధిక జనాభా, ఆదాయం కలిగిన 359 గ్రామ పంచాయతీలను అర్బన్ పంచాయతీలుగా గుర్తించి, వాటికి అధికారులుగా గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించి నియమిస్తారన్నారు. ఇకనుంచి పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులు(పీడీఓ) గా పిలవనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక సంస్కరణలు చేస్తోందన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఒక్కరు మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఉద్యోగుల పక్షాన ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందన్నారు. అదే సమయంలో ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ముఖ్యంగా పారిశుధ్యం, వీధిలైట్లు వంటి వాటి మీద ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో గ్రామాల్లో మరింత అభివృద్ధి చూస్తారని ఎమ్మెల్యే సునీత పేర్కొన్నారు.





# టీడీపీ విజయనగరం పట్టణ, మండల కమిటీల ఎన్నిక

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు**

విజయనగరం, (చైతన్యరథం): "విజయనగరం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం" ఆదివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ, మండల పార్టీ నూతన కమిటీలను శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారు ప్రకటించారు. పట్టణ మండల పార్టీ అధ్యక్షులుగా గంటా రవి, గంటా పోలినాయుడు గారు, పట్టణ మండల పార్టీ ప్రధాన కార్యదర్శులుగాపీతల కోదండరామ్, పాశి అప్పలనాయుడును నియమించారు. అదేవిధంగా నియోజకవర్గ, పట్టణ మండల అనుబంధ కమిటీలను కూడా ప్రకటించడం జరిగింది.





సత్యసాయి ట్రస్ట్ సహకారంతో రూ.1కోటి 16 లక్షలతో పుట్టపర్తి లో నిఘా కెమెరాల ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ , డీఎస్పీ విజయకుమార్ తదితరులు

# జీఎస్టీ సంస్కరణలతో సానుకూల ఫలితాలు

**ప్రచారంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధనరెడ్డి**

బనగానపల్లె, (చైతన్యరథం): బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో షాపులు యజమానులు, వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎస్టీ సంస్కరణల అనంతరం మార్కెట్లో వచ్చిన మార్పులు, ధరలు తగ్గడంతో ప్రజల కొనుగోలు శక్తి పెరగడం, మళ్లీ వ్యాపారాలు తిరిగి పుంజుకోవడం వంటి సానుకూల ఫలితాలను.. వ్యాపారులు అడిగి తెలుసుకున్నారు. లి షాపుల్లో జీఎస్టీ సంస్కరణల మేరకు తగ్గింపు ధరలకే ప్రజలకు ఆయా వస్తువులను కచ్చితంగా అందించాల్సిన ఆవశ్యకతను వివరించారు.







## ఆపరేషన్ బ్లూస్టార్ పెద్ద పొరపాటు: చిదంబరం

న్యూఢిల్లీ: ముంబై పేలుళ్లకు ప్రతీకార చర్యలు తీసుకోరాదనే బయట ఒత్తిళ్ల కారణంగా అప్పటి యూపీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేసిన కేంద్ర మాజీ హోంమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం తాజాగా 'ఆపరేషన్ బ్లూస్టార్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్వర్ణ దేవాలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి అప్పట్లో ఇందిరాగాంధీ ఆదేశాలపై నిర్వహించిన సైనిక చర్యను ఒక తప్పిదంగా అభివర్ణించారు. ఈ నిర్ణయంతో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తన ప్రాణాలను కోల్పోయారని చెప్పారు. పాత్రికేయుడు హరిందర్ బవేజా రచించిన 'దే విల్ షూట్ యు, మేడమ్' అనే పుస్తకంపై చర్చ సందర్భంగా చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని కసౌలిలో జరుగుతున్న ఖుష్వంత్ సింగ్ లిటరేచర్ ఫెస్టివల్‌లో ఆయన పాల్గొన్నారు.

'స్వర్ణదేవాలయం స్వాధీనం చేసుకోవడానికి, మిలిటెంట్లను పట్టుకోవడానికి మార్గం ఉది. అయితే ఆపరేషన్ బ్లూస్టార్‌తో తప్పుడు మార్గం ఎంచుకున్నారు. ఆ పొరపాటుకు ఇందిరాగాంధీ తన ప్రాణాలను కోల్పోయారని నేను అంగీకరిస్తున్నా. అయితే ఈ పొరపాటు ఆర్మీ, పోలీసులు, ఇంటెలిజెన్స్, సివిల్ సర్వీస్ సమష్టిగా తీసుకున్న నిర్ణయం. ఒక్క ఇందిరాగాంధీని మాత్రమే తప్పుపట్టడం సరికాదు' అని చిదంబరం అన్నారు. మిలటరీపై కానీ, అధికారులపై కానీ తనకు ఎలాంటి అగౌరవం లేదని, అయితే స్వర్ణ దేవాలయం స్వాధీనం చేసుకోవడానికి ఎంచుకున్న మార్గం మాత్రం సరికాదన్నదే తన అభిప్రాయమని చిదంబరం తెలిపారు. స్వర్ణ దేవాలయం స్వాధీనానికి ఆర్మీని దూరంగా ఉంచాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు.

**పంజాబ్ అసలు సమస్య ఏమిటంటే..**

పంజాబ్ ఎదుర్కొంటున్న అసలు సమస్య ఆర్థిక పరిస్థితి అని చిదంబరం అన్నారు. 'పంజాబ్‌లో పర్యటన జరిపినప్పుడు నాకు ఒకటి అర్థమైంది. ఖలిస్థాన్, వేర్పాటువాదం అంటూ జరుగుతున్న రాజకీయ ప్రచారం దాదాపు తగ్గిపోయింది. ఆర్థిక పరిస్థితే అక్కడి ప్రధాన సమస్య. అక్రమ వలసదారులు ఎక్కువగా పంజాబ్ నుంచి వచ్చారు' అని చెప్పారు. గోల్డెన్ టెంపుల్‌ను స్వావరంగా చేసుకుని వేర్పాటువాద కార్యకలాపాలు సాగిస్తున్న జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలేను పట్టుకునేందుకు 1984 జూన్ 1న భారత సైన్యం ఆపరేషన్ బ్లూస్టార్ చేపట్టింది. మేజర్ జనరల్ బ్రార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సైనిక చర్య జూన్ 8 వరకూ కొనసాగింది. భద్రతా బలగాలు భింద్రేన్‌వాలేను మట్టుబెట్టింది. అకల్ తఖ్త్ డ్యామేజ్‌కు దారితీసింది. సైనిక చర్యపై సిక్కు వర్గాల్లో విస్తృత స్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఘటన జరిగిన కొన్ని నెలలకే ఇందిరాగాంధీని ఆమె బాడీ గార్డులు కాల్చిచంపారు.

# బర్ధమాన్ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని బర్ధమాన్ రైల్వే స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం తొక్కిసలాట చోటుచేసుకుంది. పండగ సీజన్ కావడంతో రద్దీ ఎక్కువగా ఉండటం, 4,5,6 ప్లాట్‌ఫామ్‌ల పైకి ఒకేసారి 3 నుంచి 4 రైళ్లు రావడంతో ప్రయాణికులు పరుగులు తీశారు. రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీయడం, మెట్లు ఇరుకుగా ఉండటంతో గందరగోళం చెలరేగిందని, పలువురు ప్రయాణికులు కిందకు దొర్లిపడటంతో గాయపడ్డారని తెలుస్తోంది. హల్‌బిరి ఇతర ప్రాంతాలకు వెళ్లే రైళ్లను అందుకునేందుకు ప్రయాణికులు పరుగులు పెట్టడం గందరగోళానికి దారితీసిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ తొక్కిసలాటలో 10 నుంచి 15 మంది ప్రయాణికులు గాయపడటంతో వారిని హుటాహుటిన బర్ధమాన్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో నలుగురు మహిళలు పలువురు పురుషులు ఉన్నారు. రైల్వే వైద్యులు ఘటన స్థలిలోనే ఫస్ట్ ఎయిడ్ అందించి తదుపరి చికిత్స కోసం వారిని ఆసుపత్రికి పంపించారు. కాగా, బాగా గాయపడిన వారి పరిస్థితి నిలకడగా ఉందని తెలుస్తోంది. బాధితులను పరామర్శించేందుకు పలువురు రాజకీయ నేతలు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. రైల్వే భద్రతా చర్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. తొక్కిసలాట కారణంగా రైళ్ల రాకపోకలకు స్వల్ప అంతరాయం కలిగింది. ఆ తర్వాత తిరిగి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.



**పలువురికి గాయాలు**

### కోడ్ ఉల్లంఘన... ప్రశాంత్ కిశోర్‌పై కేసు

పాట్నా: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణపై జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్‌పై వైశాలి జిల్లాలోని రఘోపూర్‌లో కేసు నమోదైంది.

# ఆడపిల్లలు రాత్రి వేళల్లో కాలేజీ బయట ఎందుకు?

**- మమత వ్యాఖ్యలపై దుమారం**

కోల్‌కతా: దుర్గాపూర్‌లోని మెడికల్ కాలేజీ విద్యార్థిని సామూహిక హత్యాచారం ఘటన సంచలనం సృష్టించడంతో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తొలిసారి స్పందించారు. ప్రైవేటు మెడికల్ కాలేజీలో ఈ ఘటన జరిగినందున తన ప్రభుత్వాన్ని నిందించడం సరికాదని ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆమె చెప్పారు. కాలేజీ అధికారులు ఆమె భద్రతకు పూచీకత్తు వహించాల్సి ఉంటుందని, రాత్రి వేళల్లో కాలేజీ బయటకు వెళ్లడానికి అమ్మాయిలను అనుమతించరాదని చెప్పారు.

**అసలేం జరిగింది?**

కోల్‌కతాకు 170 కిలోమీటర్ల దూరంలోని శోభాపూర్‌లోని ఒక ప్రైవేటు కాలేజీ ఆవరణలో శుక్రవారం రాత్రి ఈ షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన ఎంబీబీఎస్ రెండో సంవత్సరం విద్యార్థిని (23) ఒక ఫ్రెండ్‌తో డిన్నర్ చేసి కాలేజీకి తిరిగి వస్తుండగా ఆమెపై దాడి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ముగ్గురు వ్యక్తులు ఆమె ఫోనును లాక్కుని, సమీపంలోని వుడెడ్ ఏరియాకు లాక్కెళ్లి అత్యాచారం జరిపారు. అనంతరం ఆమె ఫోను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు.



**ముగ్గురి అరెస్టు**

కాగా, ఈ కేసుకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరు నిందితుల కోసం నిందితులను ప్రశ్నిస్తున్నామని, ఇది చాలా సెన్సిటివ్ కేసు అని అధికారులు తెలిపారు. సాక్ష్యాల సమీకరణకు ఘటనా స్థలికి ఫోరెన్సిక్ టీమ్ వెళ్లిందని, అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా సమీక్షించనున్నామని దుర్గాపూర్ కమిషనరేట్ డీసీ (ఈస్ట్) అభిషేక్ గుప్తా తెలిపారు. ఈ ఘటనపై బీజేపీ నేత సువేందు అధికారి మమతా బెనర్జీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మమత ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శించారు. బాధితురాలి తండ్రిని కూడా ఆయన కలిసి న్యాయం కోరుతూ జరిపే పోరాటానికి బాసటగా ఉంటామని చెప్పారు.

**బాధితురాలి పరిస్థితి**

కాగా, బాధితురాలు బెడ్‌రెస్ట్ తీసుకుంటూ నడవలేని పరిస్థితిలో ఉందని ఆమె తండ్రి తెలిపారు. ఆమె భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒడిశాకు తిరిగి వెళ్లేందుకు అనుమతించాలని కోరారు. ముఖ్యమంత్రి, డీజీ, ఎస్పీ, కలెక్టర్ తమకు సాయం చేస్తున్నారని, అయితే ఇక్కడ ఆమె భద్రతకు ప్రమాదం ఉందనే కారణంగా ఆమెను ఒడిశా తీసుకువెళ్లాలని కోరామని చెప్పారు. మరోవైపు పోలీసు విచారణ జరుగుతోంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు భరోసా ఇస్తున్నారు.

# ఎన్డీయే డీల్ ఓకే..జేడీయూ-బీజేపీ చెరి సగం

పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే భాగస్వాముల మధ్య ఆదివారం నాడు సీట్ల షేరింగ్ ఫార్ములా ఖరారైంది. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధికారికంగా సామాజిక మాధ్యమంలో ఇందుకు సంబంధించిన వివరాలు ప్రకటించారు. బీహార్ అసెంబ్లీ సీట్ల మొత్తం సంఖ్య 243 కాగా.. భారతీయ జనతా పార్టీ, జనతా దళ్ యునైటెడ్ చెరో 101 సీట్లలో పోటీ చేయనున్నాయి. అలాగే భాగస్వామ్య పార్టీలైన లోక్‌జన్ శక్తికి 29 సీట్లు కేటాయించారు. రాష్ట్రీయ లోక్ మోర్చాకు 6 సీట్లు, హిందుస్థాన్ అవామీ మోర్చాకు 6 సీట్లు కేటాయించారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఈ కేటాయింపులను స్వాగతించినట్టు కూటమి నేతలు వెల్లడించారు. తమ కూటమి బీహార్‌లో తిరిగి అధికారం చేపట్టగలదనే ధీమాను వ్యక్తం చేశారు. షెడ్యూల్ ప్రకారం బీహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా నవంబర్ 6, 11 తేదీల్లో జరుగనున్నాయి. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.




# సైనిక్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

దేశ రక్షణ రంగంలో పనిచేయాలని చిన్నప్పట్నుంచే కలలుగనే విద్యార్థులకు ఇదో గొప్ప సువర్ణావకాశం. త్రివిధ దళాలకు అవసరమైన అధికారులను పాఠశాల విద్య నుంచే సిద్ధం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సైనిక పాఠశాలల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ ఈ ఏడాది ముందుగానే వచ్చేసింది. వచ్చే విద్యా సంవత్సరం (2016-27)లో ఆరు, తొమ్మిది తరగతుల్లో ప్రవేశాలకు అలిండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామ్ కోసం అర్హులైన విద్యార్థుల నుంచి ఎన్టీఏ దరఖాస్తులను కోరుతోంది. గతసారి డిసెంబర్ 2024లో ఈ నోటిఫికేషన్ రాగా.. ఈసారి అక్టోబర్ రెండో వారంలోనే విడుదల చేశారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు అక్టోబర్ 30వ తేదీ సాయంత్రం 5గంటల వరకు ఆన్‌లైన్‌లో ఎగ్జామ్స్.ఎన్‌టీఏ.ఎన్‌ఐసీ.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ స్కూళ్లన్నీ సీబీఎస్‌ఈ అనుబంధ ఇంగ్లిష్ మీడియం రెసిడెన్షియల్ పాఠశాలలే. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ నేవీ అకాడమీ, ఇతర శిక్షణా ఉకాడమీలకు ఇక్కడ క్యాడెట్లను సిద్ధం చేస్తారు.

– పెన్ను, పేపర్ (ఓఎంఆర్ షీట్) విధానంలోనే ఈ పరీక్ష ఉంటుంది. ఇందులో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి.

– ఆరో తరగతికి దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు 2026 మార్చి 31 నాటికి 10 నుంచి 12 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండాలి. బాలికలకు సైతం ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయి. సీట్ల లభ్యత, వయస్సు ప్రమాణాలు ఇద్దరికీ ఒకేలా ఉంటాయి. అలాగే, తొమ్మిదో తరగతిలో ప్రవేశాలకు అభ్యర్థుల వయస్సు 13 నుంచి 15 ఏళ్ల మధ్య ఉండాలి. ఎనిమిదో తరగతి పాసై ఉండాలి.

**దరఖాస్తు రుసుం**

– దరఖాస్తు రుసుం జనరల్/ రక్షణ రంగంలో పనిచేస్తున్న వారి పిల్లలు, ఓబీసీలు (నాన్ క్రిమీలేయర్), ఎక్స్ సర్వీస్‌మెన్ పిల్లలకు రూ.850, ఎస్సీ/ ఎస్టీలకు రూ.700 చొప్పున నిర్ణయించారు.

– దరఖాస్తు రుసుం చెల్లింపునకు తుది గడువు అక్టోబర్ 31 రాత్రి 11.50 గంటల వరకు ఉంది. ఆ



దరఖాస్తుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే నవంబర్ 2 నుంచి 4వ తేదీ వరకు సరిదిద్దుకొనే అవకాశం ఉంటుంది.

– ఈ పరీక్ష జనవరి నెలలో నిర్వహిస్తారు. కచ్చితమైన తేదీని ఇంకా ఖరారు చేయలేదు. అడ్మిట్ కార్డులను తర్వాత విడుదల చేస్తారు. పరీక్ష జరిగిన నాలుగు నుంచి ఆరు వారాల తర్వాత ఫలితాలు ప్రకటిస్తారు.

–పరీక్ష సమయం: ఆరో తరగతి విద్యార్థులకు (మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు) 150 నిమిషాలు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు) 180 నిమిషాల చొప్పున ఉంటుంది.

– ఆరో తరగతికి సబ్జెక్టుల వారీగా మార్కులు ఇలా... లాంగ్వేజ్ 15 ప్రశ్నలకు 50 మార్కులు, మ్యాథమెటిక్స్ 50 ప్రశ్నలకు 150 మార్కులు, ఇంటెలిజెన్స్ 15 ప్రశ్నలకు 50 మార్కులు, జనరల్ నాలెడ్జ్ 125 ప్రశ్నలకు 50 మార్కులు చొప్పున మొత్తంగా 125 ప్రశ్నలకు 300 మార్కులకు పరీక్ష ఉంటుంది.

– తొమ్మిదో తరగతికి సబ్జెక్టుల వారీగా మార్కులు ఇలా... మ్యాథమెటిక్స్ 50 ప్రశ్నలకు 200 మార్కులు, ఇంటెలిజెన్స్ 25 ప్రశ్నలకు 30 మార్కులు, ఇంగ్లిష్ ప్రశ్నలకు 30 మార్కులు, జనరల్ సైన్స్ 25 ప్రశ్నలకు 50 మార్కులు, సోషల్ సైన్స్ 25 ప్రశ్నలకు 50 మార్కులు చొప్పున మొత్తంగా 150 ప్రశ్నలకు 800 మార్కులకు పరీక్ష ఉంటుంది.

– తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలివే.. అనంతపురం, గుంటూరు, కడప, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, తెలంగాణలో హైదరాబాద్, కరీంనగర్

# నేడు గాజా శాంతి ఒప్పందం

## - ప్రధాని మోదీని ఆహ్వానించిన డొనాల్డ్ ట్రంప్?



ఈజిప్టులోని షర్మ్-ఎల్ షేక్‌లో సోమవారం గాజా శాంతి ఒప్పందం జరగనుంది. శాంతి ఒప్పందానికి హాజరు కావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోదీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానించినట్టు జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్-సిసి సైతం మోదీని ఆహ్వానించినట్టు సమాచారం. చివరి నిమిషంలో ప్రధాని మోదీకి ఈ ఆహ్వానం అందినట్టు వార్తలు వస్తున్నాయి. అమెరికా- భారత్ మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చలు, వీసా ఫీజుల పెంపు నేపథ్యంలో ట్రంప్‌నుంచి మోదీకి ఆహ్వానం అందడం గమనార్హం. అయితే.. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఈజిప్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్-సిసిల అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం గాజా శాంతి ఒప్పందం జరగనుంది. కార్యక్రమానికి ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ సహా 20కి పైగా దేశాల నాయకులు హాజరయ్యే అవకాశముంది. అయితే ఇందులో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పాల్గొంటారా? లేదా? అనే విషయంపై స్పష్టత లేదు. గాజా స్ట్రిప్‌లో యుద్ధాన్ని ముగించి.. శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పడమే లక్ష్యంగా ఈ శిఖరాగ్ర సమావేశం జరగనుంది. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్- హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. దానిని భారత్, రష్యా, చైనా సహా పలు దేశాలు ఆహ్వానించాయి. శాంతి ఒప్పందంలో భాగంగా సోమవారం హమాస్ చెరలోని బందీలు విడుదల కావొచ్చని ట్రంప్ పేర్కొన్నారు. ప్రతిగా ఇజ్రాయెల్ రెండువేలకుపైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

# మళ్లీ బరిలో పాల్ బియా

## కామెరూన్ ఎన్నికలలో 92ఏళ్ల అధ్యక్షుడు

ఆఫ్రికా దేశమైన కామెరూన్‌లో ఆదివారం ఎన్నికలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత వృద్ధ దేశాధినేతగా ఉన్న పాల్ బియా మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఆయన వయసు 92 ఏళు.. అక్టోబర్ 26నాటికి ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. ఈసారి కూడా గెలిస్తే.. మరో ఏడేళ్లపాటు ఆయన పాలన కొనసాగనుంది. అప్పటికి పాల్ బియా 99 ఏళ్లకు చేరుకుంటారు. 1960లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కామెరూన్‌కు ఇప్పటివరకు ఇద్దరే దేశాధ్యక్షులుగా ఉన్నారు.

1960-82 వరకు అహ్మదౌ అహిట్జో ఈ బాధ్యతలు నిర్వహించారు. ఆయన రాజీనామా అనంతరం పాల్ బియా అధికారంలోకి వచ్చారు.



అప్పటినుంచి వరుసగా ఏడు ఎన్నికల్లో విజేతగా నిలిచారు. 1982నుంచి అధికారంలో ఉన్న పాల్ బియా ఈ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తారని విశ్లేషకులు చెబుతున్నారు. ఆయన ఎక్కువ సమయం యూరప్‌లో గడుపుతుంటారు. దీంతో ఆయన ఆరోగ్యంపై తరచూ ఊహాగానాలు వస్తుంటాయి. రోజువారీ పాలనను పార్టీ కీలక నేతలు, కుటుంబ సభ్యులకు వదిలేస్తారు.

కామెరూన్ దేశ జనాభా దాదాపు 2.9 కోట్లు. యువ జనాభా అధికం. దాదాపు 80 లక్షలమంది ఓటర్లు ఉన్నారు. ఐరాస అంచనాల ప్రకారం దేశంలో దాదాపు 43 శాతంమంది పౌరులు పేదరికంలో ఉన్నారు. మరోవైపు ఈ దేశం అనేక భద్రతా సంక్షోభాలు ఎదుర్కొంటోంది. పశ్చిమ ప్రాంతంలో వేర్పాటువాదులు. ప్రభుత్వ దళాల మధ్య ఘర్షణలు, ఉత్తరాన బోకో హరామ్ ఉగ్రవాదుల దాడులు నిత్యకృత్యమయ్యాయి.

# 56మంది పాక్ సైనికులు హతం

## - 25 ఆర్మీ పోస్టులు స్వాధీనం: ఆఫ్ఘానిస్థాన్







ఆఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాము 58మంది పాకిస్థానీ సైనికులను మట్టుబెట్టామని ఆఫ్ఘానిస్థాన్ ప్రకటించింది. ఇస్లామాబాద్ పదేపదే తమ సరిహద్దుల ఉల్లంఘనలకు పాల్పడిన నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకున్నట్టు వెల్లడించింది. అదే విధంగా.. ఐసిస్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించొద్దని పాకిస్థాన్‌ను హెచ్చరించింది. దేశ రాజధాని కాబుల్‌తోపాటు ఓ మార్కెట్‌పై పాకిస్థాన్ బాంబు దాడులు చేసిందని ఆఫ్ఘానిస్థాన్ ఇటీవల ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే పాక్ దళాలే లక్ష్యంగా ప్రతీకార దాడులు చేపట్టినట్టు సమాచారం. తమ సేనలు పొరుగు దేశానికి చెందిన 25 ఆర్మీ పోస్టులను స్వాధీనం చేసుకున్నాయని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ వెల్లడించారు. 58మంది పాక్ సైనికులు మృతి చెందారని, మరో 30మంది గాయపడ్డారని చెప్పారు. ఇటీవల ఆఫ్ఘానిస్థాన్ రాజధాని కాబుల్‌లో భారీ పేలుళ్లు చోటుచేసుకున్నాయి. తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ చీఫ్ నూర్ వాలి మెహ్సూద్ స్థావరం లక్ష్యంగా పాక్ యుద్ధవిమానాలు దాడి చేసినట్టు పాక్ రక్షణ విశ్లేషణ సంస్థలు కథనాలు వెలువరించాయి. అయితే, ఈ దాడులపై ఇస్లామాబాద్ ఎటువంటి ప్రకటన చేయలేదు. ఆఫ్ఘానిస్థాన్ విదేశాంగమంత్రి ఆమిర్ ఖాన్ ముత్తాఖీ భారత పర్యటనలో ఉన్న సమయంలో ఈ దాడులు జరగడం గమనార్హం.

### బలగాల మధ్య భారీ ఘర్షణలు

పాకిస్థాన్- ఆఫ్ఘానిస్థాన్ బలగాల మధ్య భారీ ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఖైబర్-పుంక్వా, బలూచిస్థాన్-డాన్ సరిహద్దుల్లో ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ దాడిలో పలువురు పాకిస్థాన్ సైనికులు చనిపోయినట్టు సమాచారం. శనివారం రాత్రి పాక్ సరిహద్దులవెంట తాలిబన్ బలగాలు కాల్పులు జరిపాయి. అనంతరం ఆఫ్ఘాన్ సరిహద్దులు లక్ష్యంగా పాక్ దాడులకు దిగింది. ఇటీవల కాబూల్‌పై జరిగిన వైమానిక దాడులకు స్పందనగా తాము ప్రతీకార దాడులకు పాల్పడినట్టు ఆఫ్ఘాన్ పేర్కొంది. గురువారం ఆఫ్ఘానిస్థాన్ రాజధాని కాబుల్‌లో తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ చీఫ్ నూర్ వాలి మెహ్సూద్ స్థావరం లక్ష్యంగా పాక్ ఫైటర్ జెట్లు దాడి చేసినట్లు తాలిబన్ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ దాడులకు ప్రతీకారంగా ప్రస్తుతం తాలిబన్ దళాలు సరిహద్దుల వెంబడి దాడులు చేపట్టినట్లు ఆఫ్ఘాన్ అధికారులు వెల్లడించారు. పాక్ బలగాలు నిబంధనలను ఉల్లంఘిస్తే తమ సాయుధ దళాలు దాడులను మరింత ఉధృతం చేస్తాయని హెచ్చరించారు.

### కయ్యానికి దిగం..

# కవ్విస్తే.. ఊరుకోం

## అమెరికా 100 సుంకాలపై చైనా రియాక్షన్



చైనా దిగుమతులపై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంపై తాజాగా చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందించింది. సుంకాల విషయంలో అగ్రరాజ్యం ద్వంద్వ ప్రమాణాలను అనుసరిస్తోందని దుయ్యబట్టింది. ట్రంప్ తీసుకుంటున్న ఈ చర్యలు తమ దేశ ప్రయోజనాలకు తీవ్రంగా హాని కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. సాధారణంగా తాము ఎవరితో ఘర్షణలకు దిగమని... అవసరం వస్తే పోరాడటానికి వెనకాడమని స్పష్టం చేసింది. ప్రతి చర్యలు కూడా ఉంటాయని తెలిపింది. ట్రంప్ ఏకపక్షంగా తీసుకుంటున్న నిర్ణయాలు ఇరుదేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య చర్చల వాతావరణాన్ని దెబ్బతీస్తాయని పేర్కొంది.

అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంపై ట్రంప్ ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ సుంకాలు విధిస్తానంటూ హెచ్చరికలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీని రద్దు చేసుకుంటానంటూ బెదిరింపులకు దిగారు. ఈక్రమంలోనే చైనా దిగుమతులపై అదనంగా మరో 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. నవంబర్ 1నుంచి ఇవి అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. చైనా తీసుకునే తదుపరి చర్యలను బట్టి దీనిపై యూఎస్ నిర్ణయం ఉంటుందన్నారు. ఇక, గతంలోనూ అమెరికా- చైనాల మధ్య వాణిజ్యయుద్ధం నడిచిన సంగతి తెలిసిందే. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరిగిన వాణిజ్య వివాదం తగ్గించే లక్ష్యంగా ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ క్రమంలో ట్రేడ్ డీలు ఇరుదేశాలు అంగీకరించినప్పటికీ.. అది కొలిక్కి రాలేదు. ఈక్రమంలో తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి.

# కుప్పకూలిన హెలీకాప్టర్



అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియా బీచ్ సమీపంలో ఓ హెలికాప్టర్ అందరూ చూస్తుండగానే కుప్పకూలిపోయింది. అప్పటి వరకు సాధారణంగా ప్రయాణించిన హెలికాప్టర్.. ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయి గాల్లో గింగిరాలు తిరిగింది. కాసేపటికే అక్కడున్న చెట్లలో కుప్పకూలింది. ఘటనలో హెలికాప్టర్‌లోని ఇద్దరికి, నేలపై ఉన్న మరో ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు వైరల్‌గా మారాయి.

# ఫాలో ఆన్‌లో విండీస్

- తొలి ఇన్నింగ్స్ 248 ఆలౌట్
- రెండో ఇన్నింగ్స్ 173/2

ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో వెస్టిండీస్ బ్యాటర్లు కాస్త పుంజుకున్నారు. జట్టును ఇన్నింగ్స్ ఓటమి నుంచి తప్పించేందుకు పోరాడుతున్నారు. నాలుగో రోజు కూడా భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని ఎక్కువసేపు క్రీజులో నిలిస్తే భారత్‌కు కొంత లక్ష్యాన్ని నిర్దేశించే ఛాన్స్ ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో 140/4తో మూడో రోజు ఆటను కొనసాగించిన విండీస్ జట్టు.. కుల్‌దీప్ యాదవ్ (5/82) మాయాజాలంకు కుదేలై 248 పరుగులకు ఆలౌటైంది. దీంతో 270 పరుగులు వెనుకబడి 'ఫాలో ఆన్' నుంచి తప్పించుకోలేక పోయింది. చందర్‌పాల్ (10), అథనాజ్ (7) మరోసారి విఫలమ వడంతో వెస్టిండీస్ ఫాలో ఆన్‌లోనూ ప్రారంభంలో 35 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో విండీస్ జట్టు మరోసారి కుప్పకూలి మూడో రోజే మ్యాచ్ ముగుస్తుందేమోనని క్రీడ పండితులతో సహా అందరూ భావించారు. కానీ, జాన్ కాంప్‌బెల్ (87), షైయ్ హొప్ (66) పోరాట పటిమ ప్రదర్శిస్తున్నారు. భారత్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. దీంతో కరేబియన్ జట్టు 173/2 స్కోర్ వద్ద మూడో రోజు ఆట ముగిసింది. దీంతో విండీస్ ఇంకా 97 పరుగుల వెనుకంజలో ఉంది. కాంప్‌బెల్, షైయ్ హొప్ అభేద్యమైన మూడో వికెట్‌కు 138 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిం ది. ఈ జంటను విడదీయడానికి భారత బౌలర్లు ఎంతగానో శ్రమించినా ఫలితం లేకపోయింది. కాంప్‌బెల్ 69 బంతుల్లో, హొప్ 80 బంతుల్లో అర్ధ శతకాలు అందుకున్నారు. విండీస్ ఫాల్ ఆన్‌లో భారత్ బౌలర్లు సిరాజ్, వాషింగ్టన్ సుందర్ చెరో వికెట్ తీసుకున్నారు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే.





## కుల్దీప్..64 ఏళ్ల ప్రపంచ రికార్డు సమం

వెస్టిండీస్ జట్టుతో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అద్భుతమైన ప్రదర్శనతో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 5 వికెట్ల హాల్ సాధించి కుల్దీప్ 64 ఏళ్ల ప్రపంచ రికార్డును సమం చేశాడు. ఈ టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా ప్లేయర్లు బ్యాటింగ్‌లో, బౌలింగ్‌లో అదరగొడుతున్నారు. ముఖ్యంగా కుల్దీప్ యాదవ్ మాయాజాలం ముందు వెస్టిండీస్ బ్యాటర్లు నిలవలేకపోయారు. అయితే కుల్దీప్ యాదవ్ సమం చేసిన ఆ వరల్డ్ రికార్డు గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

కరేబియన్ జట్టుతో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో కుల్దీప్ యాదవ్ 26.5 ఓవర్లలో 82 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ఇది అతడి టెస్ట్ కెరీర్‌లో 5వసారి ఫైపర్(5 వికెట్లు) కావడం విశేషం. ఈ ప్రదర్శనతో కుల్దీప్ టెస్ట్ క్రికెట్‌లో అత్యధికంగా ఐదు వికెట్ల హాల్ సాధించిన ఎడమచేతి వాటం స్పిన్నర్‌గా 64 ఏళ్ల రికార్డును సమం చేశాడు. అంతకుముందు ఈ రికార్డు ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ జానీ వార్డ్‌లే పేరిట ఉంది. అతను 28 టెస్ట్ మ్యాచ్‌లలో ఐదు సార్లు ఐదు వికెట్లు తీశాడు. కానీ కుల్దీప్ యాదవ్ కేవలం మాత్రం 15 టెస్ట్ మ్యాచ్‌లలోనే ఈ మైలురాయిని చేరుకోవడం గమనార్హం. జానీ వార్డ్‌లే 1964లో ఈ రికార్డును నెలకొల్పగా.. తాజాగా కుల్దీప్ యాదవ్ దానిని సమం చేశాడు. వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హొప్‌ను వన్డేలు, టెస్టుల్లో 3 సార్లు ఔట్ చేసిన ప్రపంచంలోనే ఏకైక బౌలర్‌గా నిలిచాడు. ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్‌గా టాప్ ప్లేసుకు చేరుకున్నాడు. ఇప్పటివరకు నంబర్-1 స్థానంలో వరుణ్ చక్రవర్తి ఉన్నాడు.



## దక్షిణాఫ్రికాతో టెస్ట్..పాక్ 313/5

పాకిస్తాన్, సౌతాఫ్రికా జట్ల మధ్య జరిగిన మొదటి టెస్టు మ్యాచ్‌లో తొలిరోజు పాక్ జట్టు బ్యాటింగ్‌లో రాణించింది. ఐదు వికెట్లు కోల్పోయి 313 పరుగులు చేసింది. జట్టులో ఇమామ్ ఉల్ హక్ 93 పరుగులు, షాన్ మసూద్ 76, మహమ్మద్ రిజ్వాన్ 62 నాటౌట్, సల్మాన్ అలీ అఘా 52 నాటౌట్ పరుగులతో రాణించారు. ముత్తుస్వామి 2 వికెట్లు, రబాడా ఒక వికెట్, సుబ్రయెన్, హార్మర్ చెరో వికెట్ తీసుకున్నారు.

## 3 నుంచి 6 బంతుల్లో ఔట్ చేస్తా!

### అభిషేక్ శర్మకు పాక్ పేసర్ సంచలన సవాల్!

టీమిండియా యంగ్ ప్లేయర్ అభిషేక్ శర్మ పై పాకిస్థాన్ క్రికెట్ జట్టు బాగా కసితో ఉంది. భారత్ ఆసియా కప్ టైటిల్‌ను గెలవడంలో అభిషేక్ కీలక పాత్ర పోషించాడు. పాకిస్తాన్ పేసర్ ఇహ్సానుల్లో భారత బ్యాటింగ్ సంచలనం అభిషేక్ శర్మకు సవాల్ విసిరాడు. తన వేగవంతమైన బౌలింగ్ అభిషేక్ శర్మను కచ్చితంగా ఇబ్బంది పెడుతుందని ఇహ్సానుల్లా చెబుతున్నాడు. 2023లో పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో 152.65 కేఎంపీహెచ్ వేగంతో ఇహ్సానుల్లా బౌలింగ్ చేశాడు. ఆ టైమ్‌లో పలువురు స్టార్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. ఈ క్రమంలో అతడు ఓ వీడియోలో మాట్లాడుతూ.. ఒక వేళ తనకు భారత్‌తో ఆడే అవకాశం వస్తే 3 నుంచి 6 బంతుల్లో అభిషేక్ శర్మను ఔట్ చేస్తానని తెలిపాడు.

# మహిళల వన్డే వరల్డ్ కప్..
# ఉత్కంఠపోరులో భారత్‌పై ఆసీస్ గెలుపు

విశాఖపట్నం: మహిళల వన్డే ప్రపంచ కప్‌లో భారత్ వరుసగా రెండో ఓటమి చవిచూసింది. విశాఖపట్నం వేదికగా జరిగిన మ్యాచ్లో టీమ్ ఇండియాపై ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. భారత్ 331 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించినా డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా 6 బంతులు మిగిలుండగానే 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. అలీసా హీలీ (142: 107 బంతుల్లో 21 ఫోర్లు, 3 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. ఆమె 84 బంతుల్లోనే శతకం అందుకుంది. ఎలిస్ పెర్రి (47), ఆష్లే గార్డ్నర్ (45), ఫోబ్ లీచ్‌ఫీల్డ్ (40) రాణించారు. సోఫీ మోలినెక్స్ (18), కిమ్ గార్త్ (14లి), తాహిలా మెక్త్ (12) పరుగులు చేశారు. భారత బౌలర్లలో శ్రీ చరణి 3, దీప్తి శర్మ, అమన్ జ్యోత్ కౌర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.



తొలుత భారత్ 48.5 ఓవర్లలో 330 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు స్మృతి మంధాన (80: 66 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు), ప్రతీక రావల్ (75: 96 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) అదరగొట్టారు. హర్లీన్ డియోల్ (38బీ 42 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించగా.. జెమీమా రోడ్రిగ్స్ (33బీ 21 బంతుల్లో 5 ఫోర్లు), రిచా ఘోష్ (32బీ 22 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సు) దూకుడుగా ఆడినా ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (22) మరోసారి తక్కువ స్కోరుకే నిష్క్రమించింది. దీప్తి శర్మ (1) నిరాశపర్చగా.. అమన్‌జ్యోత్ కౌర్ (16) పరుగులు చేసింది. భారత్ 36 పరుగుల వ్యవధిలో చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. ఆసీస్ బౌలర్లలో అన్నాబెల్ సదర్లాండ్ (5/40) రాణించింది. సోఫీ మోలినెక్స్ 3, మెగాన్ షట్, ఆష్లె గార్డ్నర్ తలో వికెట్ తీశారు.

### ఆస్ట్రేలియా ప్రపంచ రికార్డు

ఈ మ్యాచ్‌లో 331 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడం ద్వారా ఆస్ట్రేలియా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. మహిళల వన్డే క్రికెట్లో ఇదే అత్యధిక లక్ష్యఛేదన. అంతకుముందు ఈ రికార్డు శ్రీలంక పేరిట ఉంది. 2024లో సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో 302 పరుగుల టార్గెట్‌ను లంక 44.3 ఓవర్లలోనే అందుకుంది. ఆ తర్వాత భారీ లక్ష్య ఛేదన 331 పరుగులు ఇప్పుడు ఆస్ట్రేలియా చేసింది.

# ప్లీజ్ మా బౌలర్లను అలా బాదమాకు!


### ◆ జైస్వాల్‌కు లారా రిక్వెస్ట్!

టీమిండియా యంగ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్ తన అదిరిపోయే బ్యాటింగ్‌తో వరల్డ్ వైడ్‌గా ప్రశంసలు అందుకుంటున్నాడు. కరేబియన్ జట్టైన వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 175 పరుగులతో చెలరేగిపోయాడు. తొలి రోజే 150 పరుగులు చేశాడు అంటే.. విండీస్ బౌలర్లను ఏ రేంజ్ లో బాదాడో అర్థం చేసుకోవచ్చు. ఇక జైస్వాల్ బ్యాటింగ్ చూసిన ప్రపంచ దిగ్గజం బ్రియాన్ లారా సైతం ఫిదా అయ్యాడు. తొలి ఇన్నింగ్స్ అనంతరం లారా..జైస్వాల్ ను కలిశాడు. అంతేకాక అతడికి సరదాగా ఓ స్పెషల్ రిక్వెస్ట్ కూడా చేశాడు. లారా చేసిన ఆ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరి..ఆ వివరాలు ఏమిటో చూద్దాం..

వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసిన తర్వాత మైదానంలో ఓ సరదా సన్నివేశం చోటుచేసుకుంది. కరేబియన్ జట్టు క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా నేరుగా యశస్వి జైస్వాల్ వద్దకు వెళ్లి.. అతని ప్రశంసించాడు. ఆ తర్వాత నవ్వుతూ..' మా బౌలర్లను అంత దారుణంగా కొట్టొద్దు' అని సరదాగా స్పెషల్ రిక్వెస్ట్ చేశాడు. లారా వంటి లెజెండ్ నుంచి వచ్చిన ఈ ప్రశంసకు, సరదా వ్యాఖ్యకు జైస్వాల్ కూడా నవ్వుతూ రిప్లయ్ ఇచ్చాడు. ఈ అందమైన క్షణాలకు సంబంధించిన వీడియోను బీసీసీఐ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ లో షేర్ చేయగా.. వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ ఆడిన తీరుకు వెస్టిండీస్ బౌలర్లకు కన్నీరు వచ్చేలా చేసిందనే ఆశ్చర్యం అక్కర్లేదు. కేవలం 175 పరుగుల వద్ద దురదృష్ట వశాత్తు రనౌట్ అవ్వడంతో విండీస్ బౌలర్లు బ్రతిపోయారు. లేకపోతే స్కోరు మరింత భారీగా ఉండేది. అలానే జైస్వాల్ తన మూడో డబుల్ సెంచరీని తృటిలో చేజార్చుకున్నాడు. శుభ్‌మన్ గిల్‌తో సమన్వయ లోపం కారణంగా 92వ ఓవర్లో జైస్వాల్ తన వికెట్‌ను కోల్పోవాల్సి వచ్చింది.



# రవితేజ బయోపిక్ తీద్దామనుకున్నా..





ప్రముఖ నటుడు రవితేజ బయోపిక్ చేయాలని ఒకప్పుడు అనుకున్నానని యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ తెలిపారు. కొన్ని కారణాలవల్ల అది సాధ్యపడలేదన్నారు. తమ కొత్త సినిమాలు విడుదలకు సిద్ధమైన సందర్భంగా రవితేజ, సిద్ధు చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. రవితేజ బయోపిక్‌ను ప్లాన్ చేసినట్టు సిద్ధు ఈ సందర్భంగా చెప్పారు.

తాను నటించిన 'కృష్ణ అండ్ హిజ్ లీల' విడుదలైన తర్వాత రెండు నెలలపాటు ఆ బయోపిక్ కోసం కసరత్తు చేశానన్నారు. దీనిపై రవితేజ స్పందిస్తూ "బయోపిక్స్ లో సాధారణంగా అన్ని అంశాలు పాజిటివ్ కోణంలోనే ఉంటాయి. ఓ మనిషికి సంబంధించిన పాజిటివ్స్‌ను మాత్రమే కాదు నెగెటివిటీనీ చూపించాలి" అని పేర్కొన్నారు. తాను అదే ప్రయత్నించాలనుకున్నానని సిద్ధు తెలిపారు. దీనికి రవితేజ బదులిస్తూ "చూద్దాం.. భవిష్యత్తులో జరుగుతుందేమో" అంటూ తాను కూడా ఓ నటుడి జీవిత చరిత్రలో నటించాలనుకున్నానని చెప్పారు. సిద్ధు హీరోగా నటించిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తెలుసు కదా'. రాశీఖన్నా, శ్రీనిధిశెట్టి హీరోయిన్లు. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. రవితేజ, శ్రీలీల జంటగా నూతన దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్టైనర్ 'మాస్ జాతర'. ఈ సినిమా ఈనెల 31న బాక్సాఫీసు ముందుకు రానుంది.



## ఉపేంద్ర హార్డ్‌కోర్ ఫ్యాన్‌గా..

రామ్ పోతినేని హీరోగా దర్శకుడు పి మహేష్‌బాబు తెరకెక్కించిన చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'. కన్నడ నటుడు ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు.

ఈ సినిమాలో ఆయన అభిమానిగా రామ్ సందడి చేయనున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్.

నవంబరు 28న ఈ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న చిత్ర బృందం.. టీజర్‌ను ఆదివారం విడుదల చేసింది.

# స్క్రిప్ట్‌లోనే సవాళ్లు ఎదుర్కొన్నా



"కొన్ని సినిమాలకు సెట్స్‌పైనే సవాళ్లుంటాయి. కానీ 'కాంతార: చాప్టర్ 1కు స్క్రిప్ట్ రాస్తున్నప్పుడే పరీక్షలా అనిపించింది. అంత సంక్లిష్టమైన కథ ఇది. అన్ని పార్శ్వాలున్న కథని ఒక ఫ్రేమ్‌లోకి తీసుకురావడం కోసం చాలా కష్టపడ్డాం" అంటున్నాడు రిషబ్‌శెట్టి. కథా ప్రపంచాన్ని ప్రభావవంతంగా చూపించడం కోసం రోజూ సెట్లో ఎన్నెన్నో సవాళ్లు ఎదురయ్యేవి. కానీ ఎప్పుడూ ఒత్తిడిగా భావించలేదు. 'కాంతార' సినిమాపై ప్రేక్షకులు చూపించిన ఆదరణ గుర్తు చేసుకుంటూ, ఒక ప్రత్యేకమైన బాధ్యతగా భావించి ఈ సినిమాకి పనిచేశామని వెల్లడించారు. తొలి సినిమా జీవితకాలంలో ఎంత వసూలు చేసిందో, కాంతార: చాప్టర్ 1' వారంలోనే అన్ని వసూళ్లు సాధించడం ఎంతో సంతృప్తినిచ్చింది. తెలుగు ప్రేక్షకులూ గొప్పగా చిత్రాన్ని ఆదరించారు" అని రిషబ్ ఆనందం వ్యక్తం చేశారు. "మన దేశం జానపద కథలకి పుట్టినిల్లు, మన మూలాల్లోనే ఎన్నెన్నో కథలున్నాయి. మన జీవన శైలి, నమ్మకాలు, సంస్కృతి, వృత్తులు... ఇలా ప్రతి అంశంలోనూ కథలు దాగున్నాయి. వాటిని తరిచి చూసినప్పుడు వచ్చిన ఆలోచనలే 'కాంతార' కథలు. కాంతార చిత్రీకరణ జరుగుతున్నప్పుడే, ముందు భాగానికి సంబంధించిన ఆలోచన వచ్చింది. చిత్రం విజయవంతమయ్యాక ప్రీక్వెల్ కోసం పూర్తిస్థాయిలో స్క్రిప్ట్‌ను సిద్ధంచేసి 'కాంతార, చాప్టర్ 1'గా తెరకెక్కించా. తదుపరి కథలు కొనసాగింపులుగా వస్తాయా? లేక ఇంకా ముందు భాగాలుగా రూపొందుతాయా? అనేది ఇప్పుడే చెప్పలేను. ఆ ప్రపంచం విషయంలో చాలా ఆలోచనలే ఉన్నాయి" అంటున్నాడు రిషబ్. కాంతార చాప్టర్ 1 సంచలనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే.



# అంతా.. గో విత్ ద ఫ్లో!

"నా సినీ ప్రయాణంలో ప్రేమకథలు చాలానే ఉన్నాయి. కానీ ఓ నటిగా నాకు 'తెలుసు కదా' ఇచ్చిన అనుభవం వేరు" అన్నారు కథానాయిక రాశీ ఖన్నా. యువ కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డతో కలిసి ఆమె నటించిన చిత్రమే 'తెలుసు కదా'. శ్రీనిధి శెట్టి మరో కథానాయిక. నీరజ కోన దర్శకులుగా పరిచయం అవుతున్నారు. టిజి విశ్వప్రసాద్ నిర్మించిన చిత్రం ఈనెల 17న ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా రాశీఖన్నా శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడుతూ..... "నేను ఇప్పటివరకూ తెరపై చూడని ఓ సరికొత్త కథాంశంతో రూపొందిన సినిమానే..... 'తెలుసు కదా'. ముక్కోణపు ప్రేమకథే. అయినా ఇందులో ఒక విభిన్నమైన అంశం ఉంది. అదేమిటో తెరపైనే చూసి ఆస్వాదించాలి. నీరజ ఈ కథ చెప్పినప్పుడే నేను చాలా ఆశ్చర్యపోయా. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో నాకు ఇది రెండో చిత్రం. సినిమాకి ఏది కావాలో అది పక్కాగా సమకూర్చే నిర్మాత టిజి విశ్వప్రసాద్ అన్నారు.

చిత్ర పరిశ్రమలో ఏదైనా సరే, దానంతట అదే జరగాల్సిందే. మనం ప్రణాళిక వేసుకున్నంత మాత్రాన అలాగే జరుగుతుందని లేదు. నా దగ్గరికి వచ్చిన కథల్లో ఏది బాగుందనిపిస్తే, వాటిని ఎంపిక చేసుకుని ప్రయాణం చేస్తుంటా. నాకు పురాణాల నేపథ్యంలో కథలంటే ఇష్టం. హారర్ నేపథ్యమున్న కథల్లో నటించడమన్నా, చూడటమన్నా ఎంతో ఇష్టం. అలాగని అలాంటి కథల్లోనే నేను నటిస్తానని కూర్చుంటే కుదరదు కదా. ఎప్పుడు ఏ పరిశ్రమలో సినిమాలు చేస్తానన్నది కూడా నా చేతుల్లో ఉండదు. తెలుగులో పవన్ కల్యాణ్ సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం దర్శకుడు హరీష్ శంకర్ ఫోన్ చేయగానే మరో మాట లేకుండా సినిమాకి అంగీకారం చెప్పా. ఆ తర్వాతే కథ విన్నా. పవన్‌తో కలిసి నటించడం గొప్ప అనుభవం. ప్రస్తుతం హిందీలో నాలుగు ప్రాజెక్టులు చేస్తున్నా" అన్నారు రాశిఖన్నా.



# వెంకీ, చిరుతో స్పెషల్ ఎపిసోడ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో "మన శంకర వరప్రసాద్ గారు" అనే ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ రాబోతుంది. ఈ సినిమాలో మరో హీరో వెంకటేష్ కనిపించబోతున్న సంగతి తెలిసిందే. రేపటినుంచి జరగబోయే షూట్‌లో 'వెంకీ –చిరు'లపై ఓ కామెడీ ఎపిసోడ్‌ను షూట్ చేయబోతున్నట్టు తెలుస్తోంది. ఇద్దరి హీరోలకు మంచి కామెడీ టైమింగ్ ఉంది. పైగా అనిల్ రావిపూడికి హాస్య దర్శకుడిగా గొప్ప సక్సెస్ ఉంది. మరి ముగ్గురి కలయికలో రాబోతున్న స్పెషల్ కామెడీ ఎపిసోడ్ ఎలా ఉండబోతుందో చూడాలి. కాగా ఈ సినిమా గురించి మెగాస్టార్ ఆ మధ్య మాట్లాడుతూ.. 'ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని.. ఈ మూవీ కథ తనకు నచ్చిందని ఆల్ రెడీ చెప్పారు. అనిల్ రావిపూడి చెప్పే సీన్స్ గురించి కూడా మెగాస్టార్ చెబుతూ.. 'సినిమాలో ఆయా సన్నివేశాల గురించి అనిల్ రావిపూడి నాకు చెబుతుంటే కడుపుబ్బా నవ్వుకున్నాను. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుంది' అని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. ఇక సాహు గారపాటి, సుస్మిత (చిరంజీవి కుమార్తె) సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తున్నారు.



# సాయిపల్లవికి కలైమామణి

కళారంగంలో విశేష కృషి చేసిన పలువురికి తమిళనాడు ప్రభుత్వం కలైమామణి పురస్కారాలు ప్రదానం చేసింది. శనివారం సాయంత్రం చెన్నైలో జరిగిన కార్యక్రమంలో 2021కిగాను నటనా విభాగంలో ప్రముఖ సినీనటి సాయిపల్లవి ఆ రాష్ట్ర సీఎం స్టాలిన్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. 2021, 2022, 2023 సంవత్సరాలకుగాను మొత్తం 90మందికి పురస్కారాలు అందజేశారు. నటులు ఎస్‌జే సూర్య, విక్రమ్ ప్రభు తదితరులూ అవార్డులు అందుకున్నవారిలో ఉన్నారు.

# నేడు 'తెలుసు కదా' ట్రైలర్!



యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా, రాశి ఖన్నా మరియు శ్రీనిధి శెట్టి హీరోయిన్స్‌గా నటిస్తున్న "తెలుసు కదా" సినిమా ట్రైలర్ ఈరోజు ఉదయం 11:34 గంటలకు రిలీజ్ కానుంది. ఇప్పటికే మంచి బజ్‌ని సొంతం చేసుకున్న ఈ రొమాంటిక్ కామెడీ డ్రామాకు సంబంధించిన ట్రైలర్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

దర్శకురాలిగా నీరజ కోన ఈ చిత్రంతో తన ఫస్ట్ ఫిల్మ్‌కి మెగాఫోన్ పట్టినట్లు అవుతుండగా, ఈ ప్రాజెక్ట్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సంగీతం అందిస్తున్నది మెలోడీ బ్రాండ్ ఎస్.ఎస్. థమన్. ఇక దీపావళి కానుకగా 17న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కాబోతుంది. సరదా, ఫీల్–గుడ్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు భారీగా ఆదరణ లభించే అవకాశం కనిపిస్తోంది. ట్రైలర్ కంటెంట్‌తో ఈ సినిమాపై మరింత హైప్ క్రియేట్ అవుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.